విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

గురువారం 14 నవంబరు 2024 8 పేజీలు

ఇసుకపై ఆంక్షలు తొలగించాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఇసుకపై ఆంక్షలు తొలగించి కార్మికుల పని కల్పించాలని కోరుతూ కృష్ణాజిల్లా బిల్డింగ్ అండ్ కనెక్షన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక రుస్తుం బాద్ గాంధీ విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ మచిలీపట్నం ఏరియా నాయకులు టి నాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో ఉన్న వైసిపి ప్రస్తుతం అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వాలు అధికారం చేపట్టిన వెంటనే భవన నిర్మాణానికి అవసరమైన ఇసుకపై కఠినమైన ఆంక్షలు విధించడంతో కార్మికులకు పని లేకుండా పోయిందని దీనివల్ల కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఉచిత ఇసుక పంపిణీ పేరుతో కూటమి ప్రభుత్వం అనే ఆంక్షలు విధించి దళారులు నియమించటంతో గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వము ఇసుక ధర అనేక రెట్లు పెరగటం కఠినమైన నిబంధనలు విధించటంతో ఇసుక లభ్యం కాక -మిగతా 2 లో ...

'తోట'కు జంగాల నివాళి

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి మండలం కాజా గ్రామ సీపీఐ సీనియర్ నాయకులు తోట గంగాధర్ రావు అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఆయన మృతదేహానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జంగాల అజయ్ కుమార్ పార్టీ పతాకాన్ని కప్పగా మంగళగిరి సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు జంగాల ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కంచర్ల కాశయ్య, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, బొర్రా మల్లికార్జునరావు మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, గుంటక సాంబిరెడ్డి, పొదిలి మరియదాసు, టీడీపీ రూరల్ అధ్యక్షులు, సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, సీపీఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు నెరవేర్చాలి

ఇళ్ల స్థలాల సాధనకు సీపీఐ పోరాటం

విశాలాంధ్ర-పెదకాకాని : కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీపీఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ కోరారు. సీపీఐ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఇళ్ల స్థలాల సాధన కోసం పెదకాకాని గ్రామం లూథర్‌గిరి కాలనీలో లబ్దిదారులచే బుధవారం అర్జీలు రాయించారు. ఈ సందర్భంగా పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ ఇళ్ల స్థలాల లబ్దిదారుల్లో 90 శాతం దళితులు, గిరిజనులు, మైనార్టీలు, వెనుకబడిన తరగతుల వారే ఉన్నారన్నారు. గతంలో జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి సెంటు స్థలం కేటాయించి, ఇంటి నిర్మాణానికి రూ. 1.80 లక్షలు మాత్రమే ఇచ్చారన్నారు. చాలా చోట్ల ఇళ్ల స్థలాల లే అవుట్లు అసంపూర్తిగా ఉన్నాయని, కొన్ని ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిందన్నారు. ఇళ్లు లేక పేదలు అనేక ఇబ్బందులుపడుతున్నారని, ఇసుక, ఇటుక, ఇనుము, కంకరలతో పాటు గృహోపకరణాల -మిగతా 2 లో ...

కార్తీక పౌర్ణమికి పటిష్ఠ ఏర్పాట్లు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కార్తీకపౌర్ణమి సందర్భంగా మంగినపూడి బీచ్‌లో పుణ్యస్నానాలు ఆచరించే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు. మచిలీపట్నం మండలంలోని మంగినపూడి బీచ్‌ను జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలీ శర్మ, జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు బుధవారం ఉదయం పర్యవేక్షించారు. అక్కడి ఏర్పాట్లను రేఖా చిత్రపటంలో వివిధ విభాగాల ప్రదేశాలను, దుస్తులు మార్చుకొను గదులు, తదితర ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీన కార్తీకపౌర్ణమి సందర్భంగా మంగినపూడి బీచ్‌కు ఒక రోజు ముందుగానే పెద్ద సంఖ్యలో భక్తులు, పర్యాటకులు వస్తారని వారికి కావాల్సిన -మిగతా 2 లో ...

18 నుండి 26 వరకు వినతులు : జి. కోటేశ్వరరావు 4 లో..

టీచర్ల సమస్యలు పరిష్కరించాలి : విద్యాసాగర్ 4 లో..

వైసీపీ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలి : డొక్కా 5 లో..

2 సెంట్ల స్థలం... నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వండి : కోట మాల్యాద్రి 8 లో..

కలెక్టర్ ఆకస్మిక పర్యటన

విశాలాంధ్ర-పెదకాకాని : మండలంలో గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి ఆకస్మిక పర్యటన చేశారు. ముందుగా గౌడపాలెంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. పుష్పరాజు కాలనీలో నూతనంగా నిర్మి స్తున్న సీసీ రోడ్డును పరిశీలించారు. కొప్పురావూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గోకులం షెడ్లను పరిశీలించారు. కలెక్టర్ వెంట అధికారులు పాల్గొన్నారు.

'సూపర్ సిక్స్' అమలులో ప్రభుత్వం విఫలం

సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్

విశాలాంధ్ర-మాచర్ల: ఎన్నికల హామీల అమలులో సీఎం చంద్రబాబు ప్రభుత్వం విఫలమైందని సిపిఐ పల్నాడు జిల్లా సెక్రెటరీ మారుతి వరప్రసాద్ అన్నారు. స్థానిక కొమెర వీరాస్వామి భవన్‌లో బుధవారం జరిగిన మాచర్ల ఏరియా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ వాగ్దానాలతో గద్దెనెక్కిన సీఎం చంద్రబాబు వాటి అమలులో విఫలమయ్యాడన్నారు. పేదలకు బాసటగా నిలిచే తల్లికి వందనం, ఆడబిడ్డలకు నెలకు రూ. 1500లు ఇస్తామన్న హామీలు వెంటనే అమలు చేయాలన్నారు. దీపం 2 పథకంతో సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించి, పేద ప్రజలకు మేలు చేస్తామనే కూటమి ప్రభుత్వం మరోవైపు కరెంటు బిల్లులను పెంచుతూ పేదలపై భారాన్ని మోపాడంలో అర్థం లేదన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ టిడ్కో ఇండ్లకు మౌలిక వసతులు కల్పించి వెంటనే లబ్ధిదారులకు అందజేయాలన్నారు. కనీసం రబీ సీజన్ కైనా రైతులకు ఇస్తామన్న రు. 20వేల రైతు భరోసా డబ్బులను వారి ఖాతాలలో జమ చేయాలన్నారు. అదేవిధంగా లక్ష లోపు -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

ఇసుకపై ఆంక్షలు తొలగించాలి

కార్మికులు పనులు లేక పస్తులతో కాలం గడుపుతున్నారని కనుక వీరికి ప్రభుత్వం వెంటనే జీవనభృతి కింద ప్రతి కార్మికునికి రూ.6 వేలు సాయం చేయాలని ఇసుకపై నిబంధనలను సడలించా లని ఆయన డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ కృష్ణా జిల్లా నాయకులు లింగం ఫిలిప్ మాట్లాడుతూ ఇసుకపై నిబంధనలతో భవన నిర్మాణ సంబంధించిన పనులపై 18 రకాల వృత్తుల వారు ఆధారపడి లక్షలాదిమంది జీవిస్తున్నారని కనుక తక్షణం ఇసుకపై ఉన్న కఠినమైన నిర్ణయాలను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణం కార్మికుల నాయకులు మోదుముడి నాగరాజు మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం ప్రస్తుతం ప్రస్తుతం కోటమే ప్రభుత్వం పదవి చేపట్టిన వెంటనే లక్షలాదిమంది ఆధారపడి జీవిస్తున్న భవన నిర్మాణంపై ఆంక్షలు వేధించటంతో కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, దీంతో ఉపాధి కరువై ఆకలి చావులు సంభవిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విశ్వకర్మ యోజన కృష్ణాజిల్లా శిక్షణా శిబిరాన్ని మచిలీపట్నంలో ఏర్పా టు చేయకపోవడం శోచనీయమని, ప్రస్తుతం పోర్టు నిర్మాణం రైల్వే మూడవ ట్రాక్ నిర్మాణం పనులు జరుగుతున్నాయని, కనీసం ఇక్కడ భవన నిర్మాణ కార్మికులకు విశ్వకర్మ యోజన శిక్షణా శిబిరాన్ని ప్రారంభించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టిబొమ్మ వీర వెంకటేశ్వరరావు, కలిదిండి శ్రీనుకాయల నాగేశ్వరరావు, ఏ వెంకటేశ్వరరావు, కొంపల్లి వెంకటేశ్వరరావు, తదితరులు నాయకత్వం వహించారు. వందలాది మంది కార్మికులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు నెరవేర్చాలి

ధరలు పెరిగిన కారణంగా ఇంటి నిర్మాణం భారంగా మారిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు పేదలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు నివేశన స్థలాలతో పాటు గృహ నిర్మాణానికి రూ.4 లక్షలు ఇస్తామన్నారని, కనుక పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు స్థలాలను కేటాయించి గృహం నిర్మించుకునే వారికి రూ.5 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదలకు ఇళ్ల స్థలాల సాధన కోసం ఇళ్ల స్థలాల లబ్దిదారులతో సచివాలయాల్లో అర్జీ సమర్పించేలా పేద ప్రజలు 18వ తేదీన నియోజకవర్గంలోని సచివాలయాలలో ఉదయం 10 గంటలకు అర్జీలు సమర్పించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి రెంటల కుమారి, రామిశెట్టి శ్రీనివాస రావు, సిహెచ్ విజయలక్ష్మి, వీర్ల కృష్ణ, భాష, బాసిదు, నజీరు తదితరులు పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమికి పటిష్ట ఏర్పాట్లు

ఏర్పాట్లు సజావుగా జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం ఆర్డీఓ కె. స్వాతి, డిపిఓ జే. అరుణ, డిపిటిఓ వాణిశ్రీ, ఆర్టీసీ డిఎం. పెద్దిరాజు, దేవాదాయ శాఖ ఏపి సాంబశివరారు, డిఎం అండ్ హెచ్ఓ డా. గీతాబాయి, రహదారులు, భవనాల శాఖ ఈఈ లోకేష్, పంచాయితీరాజ్ ఎస్ఈ రమణరావు, జిల్లా పర్యాటక అధికారి రామ్ లక్ష్మణ్, ఐసిడిఎస్పిడి సువర్ణ, డీఎస్పీ అబ్దుల్ సుభాని, అగ్నిమాపక అధికారి ఏసురత్నం, మెరైన్ ఎస్ఐ జగదీష్ దంద్రబోస్, ఎంఇఏ శ్రీనివాసు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గోపీచంద్ తదితర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

'సూపర్ సిక్స్' అమలులో ప్రభుత్వం విఫలం

వడ్డీ లేని రుణాన్ని కల్పించి, 3 లక్షల లోపు పావలా వడ్డీకే రైతులకు పెట్టుబడులుగా ప్రభుత్వం అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇసుకను ఫ్రీగా అందించి కార్మికుల సంక్షేమానికి పాటుపడతామని, ఉన్న రేటుకు మూడు రేట్లు ఇసుక రేట్లు పెంచి కార్మికుల కొట్టగొట్టాడన్నారు. నిత్యాఅవసర వస్తువుల ధరలు చూస్తే ఆకాశాన్నంటి పేదలకు పూటగడవడం కష్టంగా మారిందన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీల అమలుకు కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాచర్ల, కారంపూడి సెక్రటరీలు మిద్దెపోగు బాబురావు, షేక్ సైదా, ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచే 57వ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-కూచిపూడి : కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నేటి నుంచే ప్రారంభం కానున్నాయి. దీనిలో భాగంగానే ఈ వేడుకలను మొవ్వ మండలంలోని కాజ, కోసూరు, పెదముత్తేవి, పెడసనగల్లు, మొవ్వ తృతీయ శ్రేణి శాఖా గ్రంథాలయాల్లో ఆయా గ్రంథాలయ పాలకుల పర్యవేక్షణలో నిర్వహించు కొంటున్నారు. మొవ్వ తృతీయ శ్రేణిశాఖాగ్రంథాలయంలో గ్రంథాలయ పాలకురాలు తూములూరి కృష్ణకుమారి ఆధ్వర్యంలో 14న భారత తొలి ప్రధాని భారతరత్న జవహర్లాల్ నెహ్రూజయంతి వేడుకల సందర్భంగా చిన్నారులతో విచిత్రవేషధారణ15నపుస్తక ప్రదర్శన, 16,17,18 తారీకులలోజిల్లాపరిషత్ పాఠశాల, జూనియర్ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ, ఆటల, పోటీలు, 19న మహిళా దినోత్సవం సందర్భంగా రంగవల్లుల పోటీలు, 20న వారోత్సవాల ముగింపు సందర్భంగా బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.

పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవం : సింహాద్రి

విశాలాంధ్ర-చల్లపల్లి : తాను పార్టీ మారుతున్నట్లు నియోజకవర్గంలో వస్తున్న వార్తల్లో ఏలాంటి వాస్తవ లేదని మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. బుధవారం అవనిగడ్డ వైసీపీ కార్యాలయం వద్ద జరిగిన కార్యకర్తలు సమావేశంలో సింహాద్రి రమేష్ బాబు పార్టీ పరిస్థితి, నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలపై కార్యకర్తలతో మాట్లాడారు. తాను తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లుగా పెద్ద ఎత్తున్న ప్రచారం జరిగిందని, ఇందులో ఎంత మాత్రం వాస్తవం లేదని, తన పయనం జగన్మోహన్రెడ్డితోనే అని సింహాద్రి తెలిపారు. తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ కూటమి ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత నేడు చేతులెత్తేసిన పరిస్థితి ఏర్పడిందని, 164 మంది ఎమ్మెల్యేలు గెలిచినా ప్రభుత్వం వైసీపీని చూసి భయపడుతుందని విమర్శించారు. నాడు తాము అధికారంలో ఉన్నప్పుడు ఎడ్ల బండ్లతో ఇసుక తీసుకెళ్తేనే దోపిడీ జరుగుతుందని....పర్యావరణం దెబ్బతింటుందని ప్రస్తుత ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ విమర్శించారని, ఇప్పుడు అవనిగడ్డ నియోజకవర్గంలో జరుగుతున్నది ఏమిటని ఆయన ప్రశ్నించారు. సమావేశాల్లో ఇసుక బుసక అక్రమ రవాణా చేస్తే సహించబోనని ప్రకటిస్తున్నారని, అనంతరం కూటమి నేతలు ఇసుక, మట్టి రవాణాకు పాల్పడుతున్నారని, యదేచ్ఛగా జూదాలు నడుస్తున్నాయని సింహాద్రి రమేష్ బాబు ఆరోపించారు. ప్రజలకు ఇసుక అవసరం ఎంతో ఉందని, ఇలాంటి సమయంలో ప్రజల అవసరాల కోసం ఇసుక తరలించే వారిని అడ్డుకుంటే ఆ పేరుతో ధరలు మరింతగా పెంచే అవకాశం ఉన్నందున వైసీపీ కార్యకర్తలు ఎవరు ప్రజల అవసరాలకు అడ్డు తగలొద్దు అన్నారు.

గురుకుల అవుట్‌సోర్సింగ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఆంధ్రప్రదేశ్ గురుకుల అవుట్‌సోర్సింగ్ ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని అధ్యక్షుడు మల్లిఖార్జుననాయక్ డిమాండ్ చేశారు. విజయవాడ ధర్నాచౌక్‌లో బుధవారం సమస్యలు పరిష్కరించాలని ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గత కొన్ని సంవత్సరాలుగా 191 గిరిజల సంక్షేమ గురుకుల విద్యాసంస్థలలో పనిచేస్తున్న సుమారు 1633 మంది ఔట్సోర్సింగ్ బోధనా సిబ్బంది పనిచేస్తున్నారని వారి సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఎన్.పరమేష్, కార్యదర్శులు ఎ.ఆంజనేయులు, జి.బ్రహ్మం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విప్ గా పదవి చేపట్టిన తంగిరాల సౌమ్యకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర- కంచికచర్ల: నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రభుత్వ విప్ గా నియమితులైన సందర్భంగా కంచికచర్ల పట్టణ తెదేపా కార్యా లయం నందు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి కార్యకర్త నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కోగంటి బాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వేమా వెంకటరావు, గుత్త ఓంకార్ నంబూరు నాగేశ్వరరావు, శేషం కనక రత్నం,కొండూరు శరత్ నగరికంటి ఏసోబు, జల్లి విల్సన్,జిల్లేపల్లి బుజ్జిబాబు,దాసరి రాము,జల్లి ఏసోబు,గొర్రెపాటి గాంధీ,గూడవల్లి గణేష్, గొర్రెపాటి సతీష్ ,వేజెండ్ల కృష్ణ,కొల్లికొండ మోహన్,జంపని రాజేంద్రప్రసాద్, తోట మల్లికార్జున రావు, ఐ టీడీపీ నాయకులు శేషు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

అజీమ్ ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయంలో పీజీ, యూజీ కోర్సులకి దరఖాస్తులు

విశాలాంధ్ర-విజయవాడ: అజీమ్ ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయంలో రెండేళ్ల పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్స్ - ఎంఏ ఎడ్యుకేషన్, ఎంఏ డెవలప్మెంట్, మాస్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ (ఎంపీహెచ్), ఎంఏ ఎకనామిక్స్, ఎంఏ ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్, నాలుగేళ్ల ఫుల్‌టైమ్ రెసిడెన్షియల్ అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్స్- బీఏ ఆనర్స్, బీఎస్సీ ఆనర్స్ కోర్సులకి దరఖాస్తులు కోరుతోంది. విశ్వవిద్యాలయం బెంగళూరు, భోపాల్ క్యాంపస్‌లలో ఈ ప్రోగ్రామ్‌లు అందించబడతాయి. విద్యార్థులలో నైపుణ్యం, సామాజిక నిబద్ధతను పెంపొందించే కఠినమైన విద్యను అందించడం, అర్థవంతమైన కెరీర్ అవకాశాలు, ఉన్నత విద్యా మార్గాలకు దారితీస్తుంది. విద్యార్థులు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. డిసెంబర్ 2024లో నేషనల్ ఎంట్రన్స్ టెస్ట్‌పై ఆసక్తి ఉన్నవారికి, నవంబర్ 14, 2024లోపు దరఖాస్తులు చెల్లించాల్సి ఉంటుంది. విశ్వవిద్యాలయం సమ్మిళిత వైవిధ్యమైన విద్యార్థి సంఘాన్ని నిర్మించడానికి కట్టుబడి ఉంది.

మండల పరిషత్ కార్యాలయంలో జల్ జీవన్ మిషన్- జిపిడిపి 2025 - 2026 శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండల కేంద్రమైన గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయములో జల జీవన్ మిషన్ పై(కమ్యూనిటి కాంట్రాక్ట్) శిక్షణా తరగతులు మరియు జి.పి.డి.పి. 2025 - 2026 పై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల పరిషత్ అధ్యక్షులు కొడాలి సురేష్ ప్రారంభించారు. అలాగే ఈ కార్యక్రమంపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి. విజయసారధి మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ ప్రాముఖ్యతను సిబ్బందికి వివరిస్తూ ఈ పథకం నిర్వాహణలో సిబ్బంది మొత్తం యస్. హెచ్.జి. గ్రూపులతో కలసి గ్రామాలలో పనులు చేయవలసి యున్నదని సూచించారు. గుడ్లవల్లేరు మండల పరిషత్ పరిపాలన అధికారి ఇమ్రాన్, గ్రామ సర్పంచ్ లు, మండల ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు, గ్రామ సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొనారు.

విద్యార్థినుల రక్షణ కోసమే శక్తి టీం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండలంలోని విద్యార్థినులు ఆకతాయిల పట్ల అప్రమత్తంగా ఉండాలని గుడ్లవల్లేరు ఎస్ఐ సత్యనారాయణ సూచించారు. బుధవారం స్థానిక గుడ్లవల్లేరు లోని కళాశాల వద్ద మరియు పాఠశాలల వద్ద బాలికలతో మరియు కళాశాల విద్యార్థినులతో గుడ్లవల్లేరు శక్తి టీం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థినులను వేధింపులకు గురి చేసే వారి కోసం ఈ శక్తి టీం పనిచేస్తుందన్నారు. పాఠశాలకు వచ్చే సమయంలో లేదా బజారులో ఆకతాయిలు వేధిస్తుంటే వెంటనే 112 కు కాల్ చేయాలన్నారు. విద్యార్థినులు వాట్సాప్ ఫేస్ బుక్ లో ఎటువంటి పరిస్థితిలోనూ ఇతరులకు తమ వ్యక్తిగత సమాచారం షేర్ చేయకూడదని ఆయన విద్యార్థులకు సూచించారు.

స్వాతంత్ర్య సమరయోధురాలు రాంపిళ్ళ మృతి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): బ్రిటీష్ వారి పరిపాలనకు వ్యతిరేకంగా వారిని దేశం నుంచి తరిమికొట్టాలనే ధృడ సంకల్పంతో బాంబులు సైతం తయారుచేసిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు రాంపిళ్ల నరసాయమ్మ (95) బుధవారం ఉదయం కన్నుమూశారు. ఆమె భర్త స్వర్గీయ రాంపిళ్ళ సూర్యనారాయణ కూడా ప్రముఖ స్వాతంత్ర సమర యోధులు. నరసాయమ్మకి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆమె పెద్ద కుమారులు హనుమత్ పీఠం పీఠాధిపతి శ్రీ శ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ. రెండవ కుమారులైన రాంపిళ్ల జయప్రకాష్ స్వాతంత్ర సమరయోధుల వారసుల సంఘం జాతీయ కార్యదర్శిగా సేవలు అందిస్తున్నారు. స్వాతంత్ర పోరాట సమయంలో సాయుధ పోరాటంతో తెల్లదొరలను ఎదుర్కోవాలనే లక్ష్యంతో తన భర్త సర్దార్ రాంపిళ్ళ సూర్యనారాయణతో కలిసి ఆయన అర్థాంగిగా విజయవాడ పాల ఫ్యాక్టరీ వద్ద ఎదురుగా ఉన్న కొండపై నరసాయమ్మ బాంబులు తయారు చేశారు. ఈ విషయాన్ని గుర్తించిన బ్రిటీష్ ప్రభుత్వం నరసాయమ్మ - సూర్యనారాయణ దంపతులపై బెజవాడ బాంబు కుట్ర కేసు పెట్టి అరెస్టు చేయడం చేశారు. కొన్ని నెలలపాటు బ్రిటీష్ వారు నరసాయమ్మను జైలులో నిర్బంధించారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా గోవా దీవుల విముక్తి పోరాటంలో తన భర్త సూర్యనారాయణతో కలిపి నరసాయమ్మ కూడా జైలు జీవితం గడిపారు. అప్పుడు జైలులో ఉన్న సమయంలో ఆమె రాంపిళ్ళ జయప్రకాష్ కు జన్మనిచ్చారు. అటుపై దేశ అభ్యున్నతికి గాంధీ మార్గమే ఉత్తమమని తలంచి గాంధీ దేవాలయాన్ని స్థాపించారు. గాంధీ దీక్షలను ప్రచారం చేశారు. స్వాతంత్ర్య అనంతరం కేంద్ర ప్రభుత్వ హోం మంత్రిత్వ శాఖ సలహా మండలిలో నరసాయమ్మకు స్థానం కల్పించడంతో ఆమె స్వాతంత్ర సమరయోధుల సమస్యల పరిష్కారం దిశగా కృషి చేశారు. స్వాతంత్ర సమరయోధులకు పెన్షన్ భారీగా పెంచడంలో నరసాయమ్మ పాత్ర ఎనలేనిది. నరసాయమ్మ మృతి వార్త తెలియంగానే పాల ఫ్యాక్టరీ వద్ద ఉన్న నరసాయమ్మ స్వగృహానికి తరలివచ్చి నివాళులు అర్పించారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) సంతాపం తెలిపారు. భారతదేశానికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. నరసాయమ్మ కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలిపారు.

108 ఉద్యోగుల సమ్మె సైరన్

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఏపీలో 108 అంబులెన్స్ సర్వీస్ లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు (ఇ.యం.టి, పైలెట్) సుదీర్ఘ కాలంగా అపరిష్కృత సమస్యల పరిష్కారం కానందు వలన తప్పనిసరి పరిస్థితుల్లో ఈనెల 25 నుండి సమ్మెకు వెళు న్నట్లు తెలియచేస్తూ కలెక్టరేట్ లోని సంబంధిత అధికారికి బుధవారం నోటీసును అందజేశారు. అనంతరం108 సర్వీస్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవికుమార్ పాత్రికేయులతో మాట్లాడుతూ108 సంస్థలో పనిచేస్తున్న ప్రైవేట్ యాజమాన్యం ఇంక్రిమెంట్లు సకాలంలో చెల్లించడం లేదని, దీనివల్ల సంస్థలో పనిచేస్తున్న వారికి ఇబ్బందులు వాటిల్లుతాయని, అలాగే ప్రైవేట్ యాజమాన్యం సకాలంలో జీతాలు చెల్లించకపోవడం వల్ల ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు వారి అర్హత బట్టి ప్రభుత్వ ఉద్యోగాల సంబంధించిన శాఖకు వారిని బదలాయించాలని ఆయన విన్నవించారు.108 సంస్థను ప్రభుత్వమే నేరుగా నిర్వహించాలని ఆయన కోరారు. ఈ సమస్యలు పరిష్కరించని పక్షంలో ఈనెల 25 నుండి సమ్మె చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ట్రెజరర్ జీవీ రమణ, టెక్నీషియన్లు అశోక్, టి. కృష్ణ పృథ్వి వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని వెంటనే అమలుపరచాలి

విశాలాంధ్ర-తిరువూరు: కూటమి ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు వెంటనే మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం సాయి కుమార్ కోరారు. స్థానిక సుంకర వీరభద్రరావు భవనంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఎన్టీఆర్ జిల్లా ప్రథమ మహాసభ కరపత్రాలు బుధవారం ఎం సాయికుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు పూర్తయిందని, ఇంకా ఆలస్యం చేస్తే డ్రాప్ అవుట్స్ పెరిగే ప్రమాదం లేకపోలేదన్నారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని త్వరగా జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయాలని కోరారు. లేని ఎడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ కె.కార్తీక్ నాయకులు షేక్ యూనిస్ , షేక్ అబ్దుల్ కలాం , ఈశ్వర్, సన్నీ, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్, తాగునీటిపై అలసత్వం వద్దు :కమిషనర్ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-గుడివాడ : పట్టణ ప్రజలకు కావాల్సిన తాగునీరు, శానిటేషన్ విషయంలో ఏంటు వంటి అలసత్వం వహించకుండా చూడలని మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పట్టణంలోని పలువ వార్డుల్లో శానిటేషన్ పనులు, త్రాగునీటి పైపులైన్ల లీకేజ్ పనులను అసిస్టెంట్ కమీషనర్ పి.శ్రీనివాసరావుతో కలసి కమిషనర్ శ్రీనివాసరావు పరిశీలించారు. వార్డుల్లో పనిచేస్తున్న సిబ్బంది ప్రజలకు అవసరమైన తాగునీరు, శానిటేషన్ పనుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటమన్నారు. సచివాలయం సిబ్బంది ఇంటి, అస్తి పనులను త్వరతిగతిన కంటే విధంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఫైనాన్సియర్ వేధింపులు .. ఆటో తగలపెట్టిన ఓనర్

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): విజయవాడ సింగ్‌నగర్ ఫ్లైఓవర్ వద్ద ఓ ప్రైవేట్ ఆటో ఫైనాన్సియర్ వేధింపులతో ఆటో ఓనర్ ఏకంగా ఆటోని పెట్రోల్ పోసి తగలపెట్టాడు. సింగ్ నగర్ ప్రాంతానికి చెందిన నాగులు ఫైనాన్స్‌లో ఆటో కొనుగోలు చేశారు. ఇటీ వల వచ్చిన వరద ముంపు నకు చాలా నష్టపోయాడు. ఫైనాన్షియల్ వారిని నెలసరి వాయిదాలకు గడువు ఇవ్వమని కోరగా అంగీకరించలేదు. ఈక్రమంలో ఆటోపై విరక్తి చెంది ఆటోడ్రైవర్ ఆటోపై పెట్రోల్ పోసి నిప్పటించారు. దీంతో ఆటో పూర్తిగా దగ్ధమైంది.

గ్రంథాలయ వారోత్సవాలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గన్నవరం : గ్రంథాలయ వారోచ్ఛవాలు జయప్రదం చేయాలని జడ్పీ టీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయలు ఆధునిక దేవాలయాలు అని వాటిని మనం ఉపయోగించుకోవాలని ప్రధానంగా విద్యార్థులను ఉపయోగించు కునే విధంగా ఉపాధ్యాయులు గ్రంథాలయం సిబ్బంది,మేధావులు,కృషి చేయాలని అన్నారు. కార్యక్రమం లో పురుషోత్తపట్నం లైబ్రరియన్ కృపానందం, ముస్తాబాద గ్రామ లైబ్రరియన్ జ్యోతి పాల్గొన్నారు.

విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా కృషి

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ డివిజన్ పరిధిలోని 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేల ప్రతి ఉపాధ్యాయుడు పనిచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి.వి.జె రామారావు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గుడివాడ డివిజన్ స్థాయి మండల విద్యాశాఖ అధికారులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అపార్, సిసిఇ మార్కుల నమోదు, 10వ తరగతి పరీక్షా ఫలితాలు, ప్రతేక తరగతులు మధ్యాహ్న భోజన పథకంలపై చర్చించి పలు చూచనలు చేశారు. విద్యార్థులు ప్రతి సబ్జెక్టులో మంచి ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవలన్నారు. ఈ సమావేశంలో డిసిఇబి సెక్రటరీ జాన్‌సాహెబ్, సమగ్ర శిక్షా అధికారి శ్యామ్, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్టుల నిపుణులు, పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజం కావాలి

విశాలాంధ్ర-కంచికచర్ల: కెవిఎంఎస్ సిబిఓ ఆధ్వర్యంలో కంచికచర్ల పంచాయతీ ఆఫీస్ నందు మీకు తెలుసా కార్యక్ర మం ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కంచికచర్ల ప్రతి ఒక్కరు ఎయిడ్స్ రహిత సమా జానికి కృషి చేయాలి ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సమస్త ఆదేశాల మేరకు ఎయిడ్స్ నివారణ, నియం త్రణ సంస్థ కె వి ఎం ఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మీకు తెలుసా కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా రామారావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ షిబా మరియు ప్రాజెక్టు మేనేజరు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

బొలెరోని ఢీకొన్న ప్రైవేట్ బస్సు- ఇద్దరికి గాయాలు

విశాలాంధ్ర- కంచికచర్ల: కంచికచర్ల మండలం పరిటాల గ్రామం 65వ జాతీయ రహదారిపై బుధవారం హైదరాబాదు నుండి విజయవాడ వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు పరిటాలహైవే వద్దకు రావటంతో రోడ్డుపక్క ఆగి ఉండి బొలెరో కారు టైరు పంచర్ వేసుకుంటుండగా వెనుక నుండి బస్సు ఢీకొట్టగా ఇద్దరు డ్రైవర్లకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు ఘటనా స్థలం వద్దకు చేరుకొని డ్రైవర్లను ఆసుపత్రికి తరలించి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు.

మొవ్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌కు సత్కారం

విశాలాంధ్ర-కూచిపూడి : జాతీయ ఉపాధ్యాయ దినోత్స వం సందర్భంగా సోమవారం రాష్ట్ర ప్రభుత్వం, ఇంటర్ విద్యాశాఖ ఆధ్వర్యంలో మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.వి.ఎస్.వి.ప్రసాద్ శాస్త్రిని "రాష్ట్ర ఉత్తమ అధ్యాపకులు"పురస్కారంతో సత్కరించిన సందర్భంగా బుధవారం కళాశాల ప్రాంగణంలో ఘనంగా అభినందన సభనిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రసాదశాస్త్రి మాట్లాడుతూ అవార్డుతో విధి నిర్వహణలో మరింత బాధ్యత పెరిగిందని కళాశాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేస్తానన్నారు.

కార్మికుల సంఖ్యను పెంచాలి

జీ.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : పెరుగుతున్న జనాభా నగర విస్తరణకు అనుగుణంగా పారి శుధ్య కార్మికుల్లో పని ఒత్తిడి తగ్గించేందుకు కార్మికుల సంఖ్యను పెంచాలని సీపీఐ నగర్ కార్యదర్శి జీ.కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యాధరపురం 44వ డివిజన్ శానిటరీ కార్యాలయం వద్ద బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైర్ అయిపోయిన వారు, చనిపోయిన వారి స్థానంలో కొత్తవారిని తీసుకోవటం లేదని, అలాగే జనాభా ప్రాతిపదికన కార్మికుల సంఖ్యను కూడా పెంచ దం లేదన్నారు. దీనివల్ల ఉన్న కార్మికుల సంఖ్య తగ్గి వారిపైన పని భారం పెరుగుతోందన్నారు. కార్మికులపై పెరుగు తున్న పని భారంతో పాటు అధికారుల ఒత్తిడి కూడా ఎక్కువ కావటంతో కార్మికులు తీవ్ర పని, మానసిక వత్తిడికి గురై అనా రోగ్యాల భారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా విషయాలను తాము పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లటం జరిగిందన్నారు. సమస్యలపై ప్రభుత్వం సాను కూలంగా స్పందించి పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా, గౌరవ అధ్యక్షులు జక్కి జేమ్స్, కోశాధికారి తుపాకుల నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి తుపాకుల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

TO WHOMSOEVER IT MAY CONCERN

Though **Thota Vivekanand** is the son of my client Sri **Thota Sudhakar, S/o Ramachandraiah** of House No. 21-9-3, Madhura Nagar, Vijayawada-11, my client has nothing to do with the debts contracted or to be contracted in future by the said Thota Vivekanand. The Public is hereby warned accordingly.

B.Koti Reddy, B.Sc., B.L
B.S.Ratnakar Reddy, B.Com, B.L.,
Advocates
Ammana Estates,
Governorpet, Vijayawada- 520 002.
Cell : 94901 48500
Vijayawada, Date : 13-11-2024

ప్రకటన

నా క్లయింట్ అయిన **తోట వినయ్, తండ్రి తోట ఈశ్వరరావు,** నివాసం డోర్.నెం. 1-29, రామాలయం దగ్గర, మామిడికొల్ల గ్రామం, గుడ్లవల్లేరు మండలం, కృష్ణాజిల్లా వారి నుండి సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా,

నా క్లయింట్ ఇంటి పేరు **తోట (THOTA)** అయితే అతని పదవ తరగతి మార్కుల జాబితాలో **THOTH** అని స్పెల్లింగ్ తప్పుగా పడినదని, అస్సలు పేరు ఇంటి పేరుతో సహా **తోట వినయ్ (THOTA VINAY)** అని యావన్మందియును పిలువవలసినదిగాను, ఇక అదే ఇంటి పేరుతో కొనసాగుతానని ఇందుమూలముగా యావన్మందికి నా క్లయింట్ ఈ నోటీసు ద్వారా తెలియ జేయుచున్నారు. నా పాస్‌పోర్టు అప్లికేషన్ ఫైల్ నెం : VJ2067093216524.

V.UDAYA BHANU, B.L., J.D.C.
Advocate & Notary
D.No. 49-9-54, Kala Nagar,
Vijayawada- 520 010.
విజయవాడ, తేది : 13-11-2024

18 నుండి 26 వరకు వినతులు

సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు పిలుపు

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): విజయవాడ నగరంలోని పేదలకు ఇళ్ల స్థలాలు, నిర్మాణం కోసం ఈ నెల 18వ తేదీ నుండి 26వ తేదీ వరకు అన్ని ప్రాంతాలలో అర్జీలు ఇవ్వండి, పార్టీ కార్యకర్తలు లబ్ధిదారులకు సహకరించాలని, 27న కలెక్టర్ కార్యాలయానికి రండి అని సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం దాసరి భవన్ వద్ద విలేఖరుల సమావేశంలో కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఎన్డీఏ కూటమిలో ఉన్న చంద్రబాబు నాయుడు మేము అధికారంలోకి వస్తే పేదలకు పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షలు చొప్పున ఇస్తామని అధికారంలోకి వచ్చారన్నారు. గత జగన్ ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సాయం ఏ మాత్రం సరిపోదు,

ఇచ్చిన పట్టాలలో స్థలం ఎక్కడుందో తెలియని కారణంగా, కట్టిన ఇల్లు నిరుపయోగంగా మారాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్మాణానికి నాలుగు లక్షల ఆర్థిక సాయాన్ని ప్రకటించడానికి స్వాగతిస్తూ, సిమెంటు ఇసుక ఇటుక ఇనుము కంకర సామాగ్రి ధరలు పెరిగిన రీత్యా రూ.5లక్షలకు పెంచి గృహ నిర్మాణానికి మంజూరు చేయాలని కోరుతూ గుంటూరు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రిని కోరామని తెలిపారు. ఈ నేపథ్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 18 నుండి అన్ని ప్రాంతాలలో వ్యక్తిగత అర్జీలకు సమాయత్తం కావాలని, 27న కలెక్టర్ కార్యాలయానికి ఇళ్ల స్థలాలు లేని వారు వ్యక్తిగత అర్జీలతో రావాలని కోరారు. అలాగే 19న కరెంటు ట్రూ ఆఫ్ చార్జీలు ఉపసంహరించుకోవాలని, 17వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రభుత్వం భరించాలని, నాణ్యమైన కరెంటు సరఫరా చేయాలని వామపక్షాల ఆధ్వర్యంలో జరిగే నిరసనలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు తాడిపైడయ్య పాల్గొన్నారు.

రైతులను పగబట్టిన అల్పపీడనం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో యంత్రాలపై వరి కోతలు ఇప్పుడిప్పుడే ప్రారంభమైన ఈ తరుణంలో అల్పపీడనంతో కురుసేవర్షాలుతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వరి కోతలు ఊపందుకొనే పరిస్థితి మండలంలో నెలకొంది. మండలంలో కాజ, పెద్దారాయుడుతోట, కోసూరు, అవురుపూడి, పాలంకిపాడు, మంత్రి పాలెం, కూచిపూడి, బార్లపూడి తదితరప్రాంతాలలో సాగు చేస్తున్న బిపిటి 5204 రకాన్ని పలువురు రైతులు వేలాది రూపాయలు వినియోగించి మిషన్ ద్వారా కోత కోయించిఖాళీ ప్రదేశాలలో ఆరబెట్టుకొంటున్నారు. బంగాళాఖాతంలో అల్పపీడనంతో మంగళవారం 4 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. బుధవారం ఉదయం నుంచి మబ్బులుపట్టిమధ్యాహ్నం రెండు గంటలకు వర్షం ప్రారంభమైంది. దీనికితోడు ఉదయం నుంచి గాలులు వేయడంతో పలు ప్రాంతాల్లో వరి నేలకొరిగింది. పంట చేతికి వచ్చే టైం కి మారిన వాతావరణం రైతులకు కంటి మీద కునుకులేకుండా చేస్తోంది.

టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి విద్యాసాగర్ డిమాండ్

విశాలాంధ్ర-గన్నవరం : మండలంలో ఎస్టీయూ సభ్యత్వ నమోదు బుధవారం చేపటారు. ఉపాధ్యాయుల సమస్యలు సేకరించి వాటిని తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి దేవరపల్లి విద్యాసాగర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం పే రివిజన్ కమిషన్ అమలు చేసే లోపుగా మధ్యంతర భృతి ప్రకటించాలని అన్నారు. జడ్పీహెచ్ఎస్ దావాజీగూడెం, జడ్పీహెచ్ఎస్ (బాలికలు) గన్నవరం, జడ్పీహెచ్ఎస్ (బాలురు) గన్నవరం, జడ్పీహెచ్ఎస్ కేసరపల్లి, జడ్పీహెచ్ఎస్ గొల్లనపల్లి పాఠశాలలో సభ్యత్వాన్ని ప్రారంభిస్తూ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించుటకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బొక్కినాల శ్రీధర్, గన్నవరం మండలం అధ్య క్షుడు మోట్రు ఆనంద్ కుమార్, ప్రధాన కార్యదర్శి రావెళ్ల ఆనంద్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె రవికుమార్ అబ్దుల్ బషీర్, దొవరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మారుతి ది డాజ్లింగ్ న్యూ డిజైర్ కారు ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: వాహనాల తయారీలో దిగ్గజంగా పేరుగాంచిన మారుతి సుజుకి "ది డాజ్లింగ్ న్యూ న్యూ డిజైర్ నూతన కారును రామవరప్పాడులోని డీలర్ వరుణ్ మోటార్స్‌లో స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఎస్.బి.ఐ. రీజనల్ మేనేజర్లు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన టెక్నాలజీతో వస్తున్న ఆధునిక కార్లను ఆవిష్కరించడం సంతోషకరంగా ఉందని, అభివృద్ధి చెందుతున్న విజయవాడ నగరంలో ఆధునిక టెక్నాలజీపైన ప్రజలు మక్కువ చూపుతారని తెలిపారు. ది డాజ్లింగ్ న్యూ డిజైర్ కారు పెట్రోల్, సిఎన్జి వేరియంట్స్‌లో ఉంటాయని, ఎలక్ట్రిక్ సన్ రూఫ్ టాప్, 360 డిగ్రీస్ హెచ్‌డి వ్యూ కెమెరా, 6 ఎయిర్ బ్యాగ్స్, అధిక మైలేజ్ వంటి అధునాతన ఫీచర్స్‌తో ఆధునిక హంగులతో అమర్చబడి ఉన్నాయని, ఎక్స్‌షోరూం ప్రారంభపు ధర రూ.6.79 లక్షల నుండి ఉంటుందని, ఆకర్షణీయమైన రంగులలో, వివిధ వేరియంట్స్‌లో లభ్యమగుని జనరల్ మేనేజర్ రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో వరుణ్ మోటార్ సిఈఓ గిరిబాబు మారుతిసుజుకి కంపెనీ ప్రతినిధులు, కస్టమర్లు, వినియోగదారులు, ఫైనాన్షియర్స్, తదితరులు పాల్గొన్నారు.

కళ్లజోళ్లు పంపిణీ

విశాలాంధ్ర-చల్లపల్లి : క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పాలకవర్గం ఆధ్వర్యంలో గత నెలలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో గుర్తించిన వారికి బుధవారం ఉచితంగా కళ్లజోళ్లను పంపిణీ చేశారు. ఎలివి.ప్రసాద్ నేత్ర వైద్యవిజ్ఞాన సంస్థ గుడవల్లి బ్రాంచి వారి ఆధ్వర్యంలో 250 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి 160 మందిని కళ్లజోళ్లకు, 52 మందిని శస్త్రచికిత్సలకు ఎంపికచేశారు. స్థానిక పడమరవీధిలోని శ్రీరామలింగ చౌడేశ్వరి అమ్మవారి కళ్యాణమండపంలో జరిగిన కార్యక్రమంలో ఎలివి.ప్రసాద్ వైద్య సంస్థ రాష్ట్ర కో..ఆర్డినేటర్ వై.వెంకట్, సొసైటీ అధ్యక్షులు యద్ల నారాయణరావు, మేనేజర్ బళ్ల జయప్రకాష్, కేతన సత్యనారాణలు కళ్లజోళ్లను పంపిణీ చేశారు. శస్త్రచికిత్సలు ఇప్పటికే ముగ్గురికి ప్రారంభించామనీ, మిగిలిన అందరికీ నిర్దేశిత తేదీల్లో శస్త్రచికిత్సలు చేయనున్నట్లు వెంకట్ తెలిపారు. ఎల్విప్రసాద్ సంస్థ ఆధ్వర్యంలో విరివిగా వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శ్రీవిఘ్నేశ్వర వీవర్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పర్యవేక్షించారు.

కొడాలి, తాడేపల్లిలో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర-ఘంటసాల : కొడాల, తాడేపల్లి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి కె. ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం" ను నిర్వహించారు. ప్రధాన శాస్త్రవేత్త సుధారాణి ప్రస్తుతం వరి పంట చివరి దశలో ఉన్నందున రైతులు తగు జాగ్రత్తలు సహించవలయును, అది చీడ పీడలు ఉధృతి గమనించిన ఎడల అధికారులు, శాస్త్రవేత్తలు సూచనలు స్వరక్షణ చర్యలు చేపట్టవలయునన్నారు. కార్యక్రమంలో ప్రస్తుతం వరి పొలాల్లో మానిపండు తెగులు ఉధృతి గమనించడం జరిగినదని వాతావరణం మేఘావృతమై, చిరుజల్లులు కురిసినప్పుడు వరి పూట్, కంకి దశల పెరుగుదల వల్ల పసుపు పచ్చ రంగ ముద్దగా అభివృద్ధి నివారణకు గాను ముందు జాగ్రత్తగా. ప్రొపికొనజోల్ 200 మిల్లీ లీటర్లు ఒక ఎకరాకు చొప్పున మొక్క మొత్తం తడిచేలా సాయంత్రం పిచికారి కోవాలని తెలియజేశారు కార్యక్రమంలో ఉపసర్పంచి శంకరరావు, కె.వి.కె ఘంటశాల శాస్త్రవేత్తలు డా.

స్వర్ణపంచాయత్ వెబ్‌పై అవగాహన

విశాలాంధ్ర-కూచిపూడి : 2024-25లో ఇంటి పన్ను వసూళ్లపై ఆన్‌లైన్ పద్ధతిపై ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. మొవ్వఎండిఓ కార్యాలయంలో జరిగిన ఈ వీసీలో ఈవోపీఆర్డి మాదివాడ శ్రీకృష్ణ పరమాత్మ, మండలంలోని మండలంలోని గ్రేడ్-1,గ్రేడ్ -3 పంచాయతీ కార్యదర్శులు, మైనర్ పంచాయతీల కార్యదర్శులు, సచివాలయాల అసిస్టెంట్లు పాల్గొన్నారు.

104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-పెదపారుపూడి : రాష్ట్రంలో 104 వ్యవస్థను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా నేరుగా ప్రభుత్వమే నిర్వహించాలని, జీవో నెంబర్:7 ను వర్తింప చేయాలని, ప్రతినెల వేతనాలు చెల్లించాలని, ఇంతవరకు యాజమాన్యం నుండి రావలసిన పిఎఫ్, ఈఎస్ఐ, ఇంక్రిమెంట్స్ అందరికీ అందజేయాలని, 104 ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వి ఆర్ ఫణికుమార్, డేటా ఎంట్రీ ఆపరేటర్ (డిఈఓ) వెంకట్ తేజ కార్యాచరణలో భాగంగా బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వినతి పత్రం అందజేయడం జరిగిందని ఫణి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

15 న రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-గన్నవరం : ఈ నెల 15 న గన్నవరం రిటైడ్ ఉద్యోగుల భవనం నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అవుటపల్లి మోహనరావు తెలిపారు. శుక్రవారం ఉదయం10.30 నుండి మధ్యాహ్నం1 వరకు నిర్వహిస్తమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ వైద్యులు మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వైద్యులు, కృష్ణ సాయి దంతవైద్యశాల డాక్టర్స్ .టెస్టులు నిర్వహిస్తారు..రిటర్డ్ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ముగిసిన శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-పెదపారుపూడి : గ్రామపంచాయతీ 2025 -26 సంవత్సరానికి గాను అభివృద్ధి ప్రణాళిక తయారీలో మహిళా భాగస్వామ్యం కీలకమని, అవసరమైన సమాచార సేకరణలో స్వశక్తి సంఘాల మహిళలు చురుకుగా వ్యవహరించాలని ఎంపీడీవో సీతామహాలక్ష్మి బుధవారం పేర్కొన్నారు. గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక రెండవ రోజు శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రణాళిక తయారీకోసం గ్రామసభలు సమర్థవంతంగా నిర్వహించడం బాలసభ, మహిళా సభలు జరిపామన్నారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి వంగా శ్రీనివాస్ (వంశీ), వెలుగు మహిళా సంఘాల సభ్యులు, డిజిటల్ అసిస్టెంట్స్, తదితరులు పాల్గొన్నారు.

గుణదల లూర్ధుమాత ఉత్సవాలకు ప్రణాళికలు

బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్: 2025 ఫిబ్రవరి 9, 10, 11వ తేదీలలో మూడు రోజుల పాటు జరిగే గుణదల (లూర్దు) మాత 101వ మహోత్సవాలకు ఇప్పటి నుండే ప్రణాళికలు సిద్ధం చేయాలని విజయవాడ కథోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు ఉత్సవ కమిటీలకు సూచించారు. గుణదల (లూర్దు) మాత పుణ్యక్షేత్రం ప్రాంగణంలోని కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం ఉదయం జరిగిన గుణదల మాత 101వ మహోత్సవాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు మాట్లాడుతూ గత ఫిబ్రవరిలో జరిగిన గుణదల మాత శతాబ్ది (100) మహోత్సవాలను అంగరంగ వైభవంగా విజయవంతంగా నిర్వహించామని, 2025 ఫిబ్రవరి 9, 10, 11 తేదీలలో జరిగే తిరునాళ్లను కూడా



వైభవంగా నిర్వహించేందుకు ఇప్పటి నుండి ఏర్పాట్లు చేయాలని అన్నారు. 101వ జూబిలీ ఉత్సవాల సందర్భంగా విజయవాడ కేథలిక్ డయోసిస్ స్థాయిలోని అన్ని విచారణలలో ఉత్సవాలకు భక్తులను సంసిద్ధులను చేయటం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి నెలలో జరిగే మహోత్సవాలకు భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని అందుకు తగిన విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు. విజయవాడ కతోలిక పీఠం మోన్సిస్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్ మాట్లాడుతూ 2025 జనవరి 31 నుండి ఫిబ్రవరి 8వ తేదీ వరకు 9 రోజుల పాటు గుణదల కొండపై జరిగే నవదిన ప్రార్థనలలో విజయవాడ మేత్రాసనంలోని అన్ని విచారణల నుండి గృహస్థ క్రైస్తవులు విరివిగా పాల్గొని నవదిన ప్రార్థనలు విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్, ఫాదర్ వల్లె జోజిబాబు, ఫాదర్ పసల థామస్, ఫాదర్ మెరుగుమాల చిన్నప్ప, ఫాదర్ దామాల విజయకుమార్, నువ్వుల విజయరాజ్, సిస్టర్స్, కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి నారా లోకేష్‌ను కలిసిన తిరుమలశెట్టి కొండలరావు

విశాలాంధ్ర-మంగళగిరి : ఐటీ, విద్యాశాఖల మంత్రి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్‌ చొరవతో విదేశాల నుంచి ఆంధ్రప్రదేశ్‌కు పెట్టు బడిదారులు పరుగులు తీస్తున్నారని జనసేన పార్టీ మంగళగిరి నియోజక వర్గ నాయకులు తిరుమలశెట్టి కొండలరావు అన్నారు. బుధవారం ఉండవల్లిలోని నివాసంలో నారా లోకేష్‌ను తిరుమలశెట్టి కొండలరావు కలిశారు. విదేశీ పర్యటనలో ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు తీసుకురావడం పై హర్షం వ్యక్తం చేస్తూ నారా లోకేష్‌కు అభినందనలు తెలిపారు. లోకేష్‌ శాసనసభ్యుడుగా భారీ మెజార్టీతో గెలిచి మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజుల్లోనే అనేక మార్పులు తీసుకువచ్చారన్నారు. భవిష్యత్తులో మంగళగిరి రాష్ట్రంలోనే ఆదర్శ నగరంగా లోకేష్‌ తీర్చిదిద్దుతారన్నారు.

డీఆర్వో మురళిని కలిసిన నాయకులు

విశాలాంధ్ర-దాచేపల్లి : పల్నాడు జిల్లాకు కొత్తగా వచ్చిన డీఆర్వో (జిల్లా రెవెన్యూ అధికారి) మురళిని బుధవారం దాచేపల్లి, తంగెడకు చెందిన పలువురు నాయకులు కలిసి అభినందించారు. వారిలో చింతపల్లి హసన్‌ అహ మ్మద్‌, భూషణం చెన్నయ్య, షేక్‌ గాలిబ్‌, మారిశెట్టి రామాంజనేయులు, తుమ్మల నారాయణ, వట్టెపు మరియ దాసు తదితరులు ఆయనను సన్మానించారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-శావల్యాపురం : జిల్లా గ్రంథాలయ శాఖ వారి ఆదేశాల మేరకు ఈ నెల 14వ తేది నుంచి 20వ తేదీ వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు శావల్యా పురం గ్రంథాలయ శాఖ అధికారి గంగవరపు అర్జున్‌ తెలిపారు. 14న ప్రారంభ వేడుక, బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, మాదకద్రవ్యాలపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన, పుస్తక పఠన ప్రాముఖ్యత, 16న గ్రంథాలయ ఉద్యమ ప్రముఖులను జ్ఞాపకం చేసుకోవడం, 17న కవి సమ్మేళనం, సెమినార్లు, 18న పాఠశాలల విద్యార్థులకు వ్యాస రచన, క్విజ్‌, ఆటల పోటీలు, 19న మహిళలకు వివిధ ఆటల పోటీలు, 20న డిజిటల్‌ గ్రంథాలయాలపై అవగాహన, సామూహిక స్వీయ పఠనం అనంతరం క్విజ్‌, పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ముగింపు వేడుకలు జరుగుతాయని తెలిపారు.

భీమనేనివారిపాలెం గృహంలో చోరీ

విశాలాంధ్ర-మేడికొండూరు: మేడికొండూరు మండలం భీమినేనివారి పాలెం గ్రామంలోని పాటిబండ్ల కోటేశ్వర రావు ఇంట్లో ప్రధాన ద్వారం పగలగొట్టి మంగళవారం అర్ధరాత్రి దొంగలు ప్రవేశించి దోపిడీకి ప్రయత్నించారు. కోటేశ్వరరావు కుమారుడైన శ్రీనివాసరావు ఉద్యోగరీత్యా హైదరాబాదులో ఉంటున్నారు. ఇటీవల కోటేశ్వరరావు తన ఇంటికి తాళాలు వేసి హైదరాబాదులో తన కుమారుడు వద్దకు వెళ్లారు. ఇంటికి తాళాలు వేసి ఉండటాన్ని గమనించిన దొంగలు మంగళవారం అర్ధరాత్రి ఇంటి ప్రధాన ద్వారం పగల గొట్టి లోనికి ప్రవేశించారు. లోపల ఉన్న బీరువాను తెరిచి దానిలో ఉన్న వస్తువు ఉన్న చల్లాచెదురుగా పడేశారు. అయితే ఇంట్లో ఎలాంటి విలువైన వస్తువులు లేకపోవడంతో దొంగలకు ఏమీ దక్కలేదు. ఉదయం ప్రధాన ద్వారం పగులకొట్టి ఉండటాన్ని గుర్తించిన ఇరుగు పొరుగువారు హైదరాబాదులోని శ్రీనివాసరావుకు సమాచారం అందించారు. దొంగతనం విషయం తెలుసుకున్న శ్రీనివాసరావు తన తండ్రి కోటేశ్వ రావుతో కలిసి భీమినేనివారిపాలెం చేరుకుని మేడికొండూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు.మేడికొండూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారు.

ఏఐఎస్‌ఎఫ్‌ 49వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : ఏఐఎస్‌ఎఫ్‌ 49వ రాష్ట్ర మహాసభలు విజయ నగరంలో ఈ నెల 27 నుంచి 30వ తేదీ వరకు జరుగుతున్న తరుణంలో బుధవారం ప్రత్తిపాడు నియోజక వర్గంలో ఏఐఎస్‌ఎఫ్‌ 49వ రాష్ట్ర మహా సభల గోడ పత్రికలువిడుదల చేశారు. ఈ పోస్టర్‌ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా సీపీఐ ప్రత్తిపాడు నియోజక వర్గ కార్యదర్శి రామిశెట్టి ఆదేశ్వరావు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని, బ్రిటిష్‌ పాలకులను ఈ దేశం నుంచి తరిమికొట్టాలని లక్ష్యంతో, స్వాతంత్ర సంగ్రామ పోరాటంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్‌ఎఫ్‌ అని అన్నారు. విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీ కరణ, కాషాయకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి లోకం ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ విద్యా రంగ సమస్యలు పరిష్కారానికి శ్రీకారం చుట్టాలని తెలిపారు. ఏఐఎస్‌ఎఫ్‌ జిల్లా కార్యదర్శి బి.యశ్వంత్‌ మాట్లాడుతూ జాతీయ నూతన విద్యా విధానంను రద్దు చేయాలని డిమాండ్‌ చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. పాదయాత్రలో ప్రస్తుత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ జూనియర్‌ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని వెంటనే నెరవేర్చాలని డిమాండ్‌ చేశారు. అదేవిధంగా ఉన్నత చదువులకు శాపంగా మారిన జీఓ 77ను రద్దు చేయాలన్నారు. వైద్య విద్యను పేదలకు దూరం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నపుడు వైద్య విద్యను ప్రైవేటీకరణ చేస్తున్న జీఓ 107, 108 రద్దు చేస్తామని ఇచ్చిన హామీలు అధికారం లోకి వచ్చిన తరువాత నిలబెట్టుకో వాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ హాస్టల్‌ విద్యార్థులకు మెస్‌ చార్జీలు, కాస్మోటిక్‌ చార్జీలు విడుదల చేయాలని అన్నారు. కార్యక్రమంలో గుంటూరు నగర అధ్యక్షులు జి.సాయి, కిరణ్‌, నితిన్‌, గౌతమ్‌లు పాల్గొన్నారు.

వైసీపీ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలి

– స్పీకర్‌ను కోరిన మాజీమంత్రి డొక్కా మాణిక్యవర ప్రసాద్‌

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అసెంబ్లీ సమావేశాలను బాయ్‌కాట్‌ చేస్తున్న వైసీపీ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని మాజీమంత్రి డొక్కా మాణిక్యవర ప్రసాద్‌ స్పీకర్‌ను కోరుతున్నట్లు తెలిపారు. తాను చెడ్డ కోతి వనమెల్లా చెరిచినట్లు తన పేరు కోసం ఇష్టారీతిన అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాలా తియించిన జగన్‌ ఇప్పుడు బడ్జెట్‌పై మీరు కూడా అప్పులు చేయమనడం దుర్మార్గమన్నారు. బుధవారం అరండల్‌పేటలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొంది రాజ్యాంగ దేవాలయమైన అసెంబ్లీని బాయ్‌కాట్‌ చేయడమే కాక సంపద సృష్టి గురించి కాకుండా.. 'నేను అప్పులూ చేశాను మీరూ అప్పులు చేయండి' అనడం అత్యంత దుర్మార్గమైన సలహా అని ఆగ్రహం వ్యక్తంచేశారు. జగన్‌ ఇప్పుడు కూడా ప్రజలకు అబద్దాలు చెప్పే ప్రయత్నం చేసున్నాడని, అసెంబ్లీ సమావే శాలను వైసీపీ బాయ్‌కాట్‌ చేయడం రాజ్యాంగ వ్యతిరేక చర్య అని అభివర్ణించారు. అసెంబ్లీకి వెళ్లి ప్రజల పక్షాన మాట్లాడల్సిన వ్యక్తి బాయ్‌కాట్‌ చేయడం సిగ్గుచేటన్నారు. సజ్జల భార్గవ్‌ మొదటి నుండి కుట్ర రాజకీయాలు చేస్తున్నాడని, వైసీపీ సోషల్‌ మీడియాలో పెట్టే అసభ్యకర పోస్ట్‌లపై హైకోర్టు హెచ్చ రించిందన్నారు. రాష్ట్రంలో మహిళలపై అసభ్యకరంగా పోస్ట్‌లు పెట్టే ఆనవాయితిని వైసీపీనే తెచ్చిందని విమర్శిం చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్‌ కళ్యాణ్‌లపై సజ్జల భార్గవ్‌ సోషల్‌ మీడియాలో అసభ్యకర పదజాలంతో మాట్లాడారని, ఈ నేపథ్యంలో భార్గవ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌ చేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గ బీజేపీ ఇన్‌ఛార్జ్‌ దర్శనపు శ్రీనివాస్‌, జనసేన పార్టీ నాయకులు పాలకాయల వెంకట్‌, నగర కార్యదర్శి బోడాల అశోక్‌ కుమార్‌ పాల్గొన్నారు.

ఆహారం మార్పులతోనే మంచి ఆరోగ్యం

– ప్రముఖ డైటీషియన్‌ డాక్టర్‌ బిక్షపతి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మనం రోజువారీగా తీసుకునే ఆహారంలో మార్పుల వలనే మంచి ఆరోగ్యం సాధ్యమని ప్రముఖ డైటీషియన్‌ డాక్టర్‌ ఆర్‌.బిక్షపతి అన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో జరిగిన 'ఆరోగ్య సభ'కు టీవీ సాయి రాం కో-ఆర్డినేటర్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా డాక్టర్‌ బిక్షపతి మాట్లాడుతూ వివిధ అనారోగ్య సమ స్యలు తలెత్తడానికి మనం తీసుకునే ఆహార నియమాలే అందుకు కారణమ న్నారు. తీసుకునే ఆహారం సరైన సమయంలో తీసుకోవాలని, అలా తీసుకోవడం వలన మన ఆరోగ్యానికి భరోసా కలుగుతుందని తెలిపారు. ఆహారంతో పాటు ప్రతిరోజూ వ్యాయామం చేస్తూ సమయపాలన పాటిస్తూ ఆహారాన్ని తీసుకుంటే చాలా వరకు అనారోగ్య సమస్యలు దరిచేరవ న్నారు. రోడ్ల వెంపట ఉండే బండ్లపై ఉన్న ఆహారాన్ని తీసుకోవడం మంచిది కాదన్నారు. ఇంట్లో తయారు చేసిన ఆహారాన్ని మాత్రమే తీసుకోవడం శ్రేష్టమని స్పష్టంచేశారు. మన శరీర నిర్మాణానికి గానీ, ఆరోగ్యంగా జీవించ దానికి గానీ కణజాలం చాలా ప్రధాన పాత్ర పోషిస్తుందని, అలాంటి కణ జాలం మన శరీరంలో కొత్తగా ఎప్పటి కప్పుడు ఏర్పడి మనం ఆరోగ్యంగా జీవించాలంటే మన శరీరానికి కార్బొహైడ్రేట్స్‌, మాంస కృతులు, విటమిన్స్‌, మినరల్స్‌లను తగు మోతాదుల్లో తీసు కోవాలని సూచించారు. పల్లెల్లో నివసించే వారు పట్టణాలలో నివసించే వారి కంటే ఆరోగ్యంగా ఉంటున్నా రని, ప్రస్తుతం ఎక్కడికి వెళ్లాలన్నా వాహనాన్ని వినియోగిం చటం వలన శరీర వ్యాయామం లేని పరిస్థితులు ఉండటంతో అనారోగ్య సమస్యలు దరిచేరుతున్నట్లు తెలిపారు. ఈ సభలో డాక్టర్‌ రాఘవి, శంకర్‌రెడ్డి, బాదం బసవ గుప్తా, చలమారెడ్డి పాల్గొన్నారు.

వైసీపీకి వంత పాడేవారికి మంచి బుద్ధి ప్రసాదించాలి : ఆళ్ల హరి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: వైసీపీ సోషల్‌ సైకోలకు వంత పాడుతున్న ఆ పార్టీ విష నాగులకు కాస్తన్నా మంచి బుద్ధి ప్రసాదించమని జిన్నా టవర్‌ సెంటర్లోని మహాత్మా గాంధీ విగ్రహానికి జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ల హరి ఆధ్వర్యంలో బుధవారం జనసేన నేతలు వినతిపత్రం ఇచ్చారు. ఆళ్ల హరి మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు వైసీపీ సోషల్‌ సైకోలు ప్రతిపక్ష నాయకుల కుటుంబ సభ్యులపై సాగించిన మానసిక దాడిని ఐదు కోట్ల ప్రజలు ఎప్పటికి మరచి పోలేరన్నారు. తమ సోషల్‌ మీడియా సైకోలను అక్రమంగా అరెస్ట్‌ చేస్తున్నా రంటూ వైసీపీ నేతలు గుండెలు బాదుకుంటున్నారని, వాళ్ళు రాసింది రామకోటి కాదన్న విషయం ఆ పార్టీ నాయకులు గుర్తుంచుకో వాలని ఏద్దేవా చేశారు. భావ ప్రకటనా స్వేచ్ఛ పేరుతో ప్రతిపక్ష నేతలతో పాటూ వారి కుటుంబ సభ్యులను జుగుప్సా కరమైన, చెప్పుకోలేని పదాలతో పోస్టు పెట్టి వారికి మానసిక క్షోభకు గురి చేసింది వాస్తవం కాదా అని అయన వైసీపీ నేతల్ని ప్రశ్నించారు. కార్యక్రమంలో జనసేన నేతలు మామిడి రామారావు, దాసరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు చట్టాలపై అవగాహన

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లి పట్టణంలోని నులకపేట ఆల్‌ మదీనా పాఠశాల విద్యార్థులకు బుధవారం తాడేపల్లి పోలీస్‌ స్టేషన్‌లో పోలీసులు విధి నిర్వహణ, చట్టాలు, నేర నియంత్రణ పోలీస్‌ తీసుకునే చర్యలపై తాడేపల్లి సీఐ బత్తుల కళ్యాణ్‌ రాజు అవగాహన కల్పించారు. పోలీసులు ప్రజలకు మంచి స్నేహితులని ఆయన విద్యార్థులు ఉద్దేశించి చెప్పారు. మానవులకు కూడా కొన్ని హక్కులు ఉంటాయని, వాటిని చట్టపరిధిలో కాపాడటం పోలీసుల బాధ్యతని తెలిపారు. క్రిమినల్‌ ప్రొసీజర్‌, ఇండియన్‌ పీనల్‌ కోడ్‌పై అవగాహన కల్పించారు.

ఇళ్ల స్థలాలను పంపిణీ చేయాలి : సీపీఐ డిమాండ్‌

విశాలాంధ్ర-నరసరావుపేట: టీడీపీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టు కోవాలని పేదలకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేయాలని సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు అన్నారు. పట్టణంలోని 18వ వార్డులో ఇల్లు లేని పేదల నుండి సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం అర్జీలను సేకరించారు. కాసా రాంబాబు మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేయాలని ఈనెల 18వ తేదీన సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో సచివాలయాల వద్ద ధర్నా కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్‌, ఉప్పలపాటి రంగయ్య, ఎస్‌.కె చిన్న జాన్‌ సైదా, శీను, నాగేశ్వరరావు, ఆదామ్‌ బీబు పాల్గొన్నారు.

వాయుగుండం ప్రభావం - ఆందోళనలో రైతులు

విశాలాంధ్ర-తాడికొండ : వాయుగుండం ప్రభావంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గడచిన రెండు రోజులుగా వర్షాభావ ప్రభావం కనబడుతుంది. పత్తి, వరి రైతులు ఆందోళన చెందుతున్నారు. అధిక వర్షాలతో ఇప్పటికే పత్తి పంట దెబ్బతింది. వరి సైతం కోతకు వచ్చింది. అధిక వర్షాలు, ఈదురు గాలులకు పంట నేల వాలే ప్రమాదం ఉందని, దిగుబడి సైతం తగ్గే పరిస్థితి నెలకొందని వరి రైతులు సైతం ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే చిరుజల్లులు పడ్డాయి.

కళాశాల అభివృద్ధికి విరాళం

విశాలాంధ్ర-పెదనందిపాడు : స్థానిక పీఏఎస్‌ కళాశాల అభివృద్ధికి పెదనందిపాడుకు చెందిన దివి రత్తయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు నాగేశ్వరరావు(లండన్‌) రూ. 50 వేలు విరాళాన్ని బుధవారం కళాశాల ప్రిన్సిపాల్‌ గుర్రం వీరరాఘవయ్యకు అందజేశారు. నాగేశ్వరరావును కళాశాల కమిటీ సభ్యులు నర్రా వీరయ్య, ప్రిన్సిపాల్‌ వీర రాఘవయ్య దుశ్శాలువాతో సన్మానించారు.

పలు గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర-ఈపూరు : పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం మండలంలోని అగ్నిగుండాల, ఊడిజర్ల గ్రామాలలో జరిగింది. మండల వ్యవసాయ విస్తరణ అధికారి బండి అప్పారావు మాట్లాడుతూ మిరపలో బులుగు, తెలుపు, పసుపు రంగుల అట్టలను నల్లి ఉధృతిని తెలుసుకోవడానికి ముందుగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు గాలం యతేంద్ర నాగరాజు, గ్రామ పెద్దలు, రైతు సోదరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

కడప ఉరుసు ఉత్సవాలకు విడదల రజినీకి ఆహ్వానం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కడపలో ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు 'కడప అమీన్ పీర్ దర్గా ఉరుసు ఉత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఉరుసు ఉత్సవ నిర్వాహకులు మాజీమంత్రి విడదల రజినీని గుంటూరులోని వారి నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేసి ఉత్సవాలకు ఆహ్వానించారు.

వలంటీర్స్‌ను కొనసాగించాలి

విశాలాంధ్ర-పొన్నూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వలంటీర్స్ అసోసియేషన్ అండ్ ఏఐవైఎఫ్ అనుబంధం సంస్థ ఆధ్వర్యంలో బుధవారం పొన్నూరు నియోజకవర్గంలోని పొన్నూరు పట్టణంలో పట్టణ వలంటీర్స్ పెద్ద ఎత్తున పాల్గొని సీఎం చంద్రబాబుకు ఉత్తరాలు పంపించడం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వలంటీర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్దె వెంకట భవాని ప్రసాద్ మీడియా మిత్రులతో మాట్లాడుతూ వాలంటీర్స్ వ్యవస్థ కరోనా సమయంలో చేసిన పనులను కొనియాడుతూ కరోనా పేషెంట్స్ దగ్గరకు వెళ్లి టాబ్లెట్లు, భోజనాలు తదితర సహాయాలు అందజేయడంతో పాటు సేవా కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. వలంటీర్స్ అందరు ఈ రాష్ట్రానికి చెందిన యువత అని దాన్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పుడు ఉన్న కూటమి ప్రభుత్వం వలంటీర్స్‌ను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. మీరు ఏదైతే ఎన్నికల హామీ ఇచ్చారో రూ.10వేలు వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అదేవిధంగా గత 5 నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న జీతాలు విడుదల చేయాలని సీఎం పంపిన లేఖలో పేర్కొన్నారు. కార్యక్రమంలో వలంటీర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఆరేటి రామారావు, ఆంధ్రప్రదేశ్ వలంటీర్స్ అసోసియేషన్ సభ్యులు జానీ, పాల్గొన్నారు.

ట్రూ అప్ చార్జీల భారాన్ని ఉపసంహరించుకోవాలి: సీపీఐ

విశాలాంధ్ర-పెదకూరపాడు : ఇప్పటికే ధరల పెరుగుదల, మరోవైపున ఉపాధి సన్నగిల్లి ఆదాయాలు తగ్గడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై విద్యుత్ భారం మోపడం అమానుషమని పెదకూరపాడు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాస రావు అన్నారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 2022-23లో వాడిన కరెంటుకు ఈ నవంబర్ నెల నుంచి 2026 జనవరి వరకు కొన్ని నెలల్లో యూనిట్‌కు దాదాపు 83 పైసల వరకూ అదనంగా చెల్లించాలని తాజా ఉత్తర్వుగా ఉందని వెల్లడించారు. ఇది విద్యుత్ వినియోగదార్లందరికీ కష్టమే కాదు, నిరుపేదలకు పెనుభారం కూడా అవుతుందని విమర్శించారు. ఏనాడో వాడిన కరెంటుకు ఏళ్లు గడిచి పోయాక అదనంగా చార్జీలు చెల్లించాలన్న ఈ ఎఫ్‌పీపీసీఏ(ట్రూ అప్) విధానం మోసపూరితమైనదని తెలిపారు. ఎన్నికల్లో విద్యుత్ చార్జీలు పెంచబోమని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని గుర్తుచేశారు. చార్జీలు పెంపు వల్ల నిరుపేదలు ఇబ్బందులు పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దీపావళి కానుకగా ప్రజల నడ్డివిరిచే విధానాన్ని విద్యుత్ భారాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

హైకోర్టు వ్యాఖ్యలు వైసీపీ నేతలకు చెంపపెట్టు : ఎమ్మెల్యే మాధవి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: సోషల్ మీడియాను వేదికగా చేసుకొని “అసభ్యకర పోస్టులు పెట్టేవారి పై కేసులు పెడితే తప్పేముందని” ఏపీ హై కోర్ట్ వ్యాఖ్యానం చటం వైసీపీ నేతలకు చెంపపెట్టులాంటిదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారంలో ఉన్నాం కదా అని వైసీపీ నేతలు ఇష్టాను సారం గా రెచ్చిపోయి మహిళల మీద సభ్య సమాజం తలదించుకొనే విధంగా పోస్టులు పెట్టారని, ఇప్పుడు అధికారం పోయిన కూడా ఉన్నత స్థానాల్లో ఉన్న మహిళా మంత్రులు, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కుటుంబ సభ్యుల పైన నీచంగా, మార్ఫింగ్ చేస్తూ పోస్టులు పెడితే వారిని చట్టప్రకారం అరెస్టు చేస్తే, వైసిపి మాజీ మంత్రులు గుంటూరు జిల్లా జైలు వద్దకు వచ్చి వారిని పరమర్శించటం చూస్తుంటే వైసిపి మహిళలపై వారికి ఏ విధమైన గౌరవం ఉందొ తెలుస్తున్నద న్నారు. వైసీపీ ఉన్మాదులు సమాజానికి సంఘ విద్రోహులుగా తయారయ్యారన్నారు. ఇటువంటి ఉన్మాదుల ఆటలు కట్టిస్తా మని, మహిళల గౌరవానికి, వారి భద్రతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదన్నారు.

చిన్నారి వైద్యానికి రూ.10 లక్షలు మంజూరు: ఎమ్మెల్యే మాధవి చొరవతో చిన్నారి వైద్యానికి రూ.10 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు అయ్యాయి. స్థానిక 44వ డివిజన్‌కు చెందిన వైరాలా నవీన్ తలసేమియా వ్యాధితో బాధపడుతున్నారు. తమ కుమారుడిని ఆదుకోవలసినదిగా తండ్రి కోటేశ్వరరావు ఎమ్మెల్యేని అభ్యర్థించగా, వెంటనే ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.10 లక్షలు మంజూరు చేయించి, బుధవారం చిన్నారి తండ్రి లెటర్ ఆఫ్ క్రెడిట్‌ను అందజేశారు.

విధేయతను వరించిన చీఫ్ విప్

విశాలాంధ్ర-శావల్యాపురం: టీడీపీ పార్టీకి వీర విధేయతగా పనిచేస్తూ అధినేత చంద్రబాబు నాయుడు మన్నలను పొంది రాష్ట్ర శాసనసభ చీఫ్ విప్ గా వినుకొండ నియోజకవర్గ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు నియమితులవ్వటం చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి, బొందిలిపాలెం మాజీ సర్పంచ్ బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రమైన శావల్యాపురం పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గానికి 35 సంవత్సరాల తర్వాత చీఫ్ విప్ పదవి లభించడం ఆనందంగా ఉందన్నారు.

పటాపంచల కృష్ణమూర్తి మృతి

విశాలాంధ్ర-తెనాలి : సీపీఎం సీనియర్ నాయకులు పటాపంచల కృష్ణమూర్తి (86) మృతిచెందారు. పార్టీ నాయకులు కెబి.ప్రసాద్ ఆయన పార్థవదేహానికి పార్టీజెండా కప్పి నివాళులర్పించారు. కెబి ప్రసాద్ మాట్లాడుతూ కృష్ణమూర్తి ఆర్టీసిలో కండక్టర్‌గా పనిచేసి ప్రమోషన్ తీసుకుని ఐడిసిగా రిటైర్యారని చెప్పారు. యస్‌డబ్ల్యూఎఫ్ ఆర్‌టిసి కార్మిక సంఘం తెనాలి డివిజన్ అధ్యక్షులుగా దీర్ఘకాలం పనిచేశారని అన్నారు. ఆయన చివరివరకు ఆర్టీసీ రిటైర్ కార్మికుల కోసం రైతాంగ సమస్యలపై కృషి చేశారన్నారు. సిపిఎం పార్టీ నాయకులు ఆయన మృతికి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-అమరావతి : పేదరికంతో బాధపడుతూ అనారోగ్యం భారిన పడిన వారికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని పెదకూర పాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ లేఖ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి అమరావతి మండలంలోని ఎనిమిది మందికి మంజూరైన రూ.4,64,937ల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చేతుల మీదుగా బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యం భారినపడిన పేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించడం ద్వారా ప్రభుత్వం వారికి భరోసాగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రతిఒక్కరికీ మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వాసుపత్రుల్లో అధునాతన సౌకర్యాల కల్పనకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సహాయాన్ని పొందిన వారు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆరోగ్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు బి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నదీ ప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర-అమరావతి : మండల కేంద్రమైన అమరావతిలోని కృష్ణా నదిలో ప్రమాదాలు చోటుచేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యలో భాగంగా ధ్యాన బుద్ధ కేంద్రం పక్కనే ప్రవహిస్తున్న కృష్ణానదిలో ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందం బుధవారం మాస్టర్ డ్రిల్ చేపట్టారు. ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందం కృష్ణానదిలో అనుకోకుండా ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై బోట్లు సాయంతో ఎలా సహాయ సహకారాలు అందించాలని విషయంపై అధికారులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు.

వల్లంబొట్ల కుటుంబీకులకు జంగా పరామర్శ

విశాలాంధ్ర-దాచేపల్లి : నారాయణపురం, కాచవరంలో టీడీపీ, వైసీపీ నాయకులు వల్లంబొట్ల అమర్, కిష్టపాటి అంకి రెడ్డి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన విషయం విదితమే. దాంతో టీటీడీ పాలకమండలి సభ్యుడు జంగా కృష్ణమూర్తి మంగళవారం వారిద్దరి ఇళ్లకు వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కోటేశ్వరరావును కూడా పరామర్శించారు.

KALLAM TEXTILES LIMITED

CIN-L18100AP1992PLC013860
NH-5, Chowdavaram, GUNTUR - 522 019.
Ph: 0863 - 2344010, 16 Fax: 0863-2344000,
E-mail Ids: corp@kallamtextiles.in & accsp@kallamtextiles.in
GSTIN: 37AACK9363M1ZY

EXTRACT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND HALF YEAR ENDED 30th SEPTEMBER, 2024

(Rs.in Lakhs,except per share data)

PARTICULARS	Quarter ended			Half - year ended		Year ended
	30.09.2024 (Unaudited)	30.06.2024 (Unaudited)	30.09.2023 (Unaudited)	30.09.2024 (Unaudited)	30.09.2023 (Unaudited)	31.03.2024 (Audited)
Total income from operations (net)	7238.04	5607.60	11137.45	12845.64	22726.77	36738.19
Net Profit/(Loss) for the period (Before after tax, exceptional and	(1903.62)	(1448.39)	(1206.50)	(3352.01)	(2315.82)	(5611.61)
Net Profit/(Loss) for the period (Before after tax and other	(1903.62)	(1448.39)	(1206.50)	(3352.01)	(2315.82)	(5611.61)
Net Profit/(Loss) for the period (After tax and other)	(1294.31)	(937.01)	(798.26)	(2231.32)	(1529.41)	(3744.79)
Total Comprehensive income/(Loss) for the period (includes	(1281.97)	(924.67)	(785.92)	(2206.65)	(1504.74)	(3675.36)
Equity Share Capital	1056.21	1056.21	1056.21	1056.21	1056.21	1056.21
Reserves (excluding Revaluation Reserve as shown in the Balance Sheet of previous year)						3939.93
Earnings Per Share (EPS) (of 2/- each)						
a) Basic & Diluted EPS before extraordinary items	(2.45)	(1.77)	(1.51)	(4.23)	(2.90)	(7.09)
b) Basic & Diluted EPS after extraordinary items	(2.45)	(1.77)	(1.51)	(4.23)	(2.90)	(7.09)

Note: The above mentioned results are an extract of the detailed format of Unaudited Financial Results for the Quarter and Half-year ended 30th September, 2024 filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of Unaudited Financial Results for Quarter and Half-year ended 30th Sept, 2024 are available on the Stock Exchange website. **(www.bseindia.com)** and the Company's Website **(www.ksml.in)**

Place : Chowdavaram
Date : 12-11-2024

For Kallam Textiles Limited
Sd/- P. Venkateswara Reddy
(Managing Director)

CRANE INFRASTRUCTURE LIMITED

CIN NO : L45209AP2008PLC059135 Website: www.cranegroup.in
D.No. 25-18-54,OPP.Crane Betel Nut Powder Works Office, Main Road, Sampath Nagar, GUNTUR. Ph.: 0863-2223311

STATEMENT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE 2ND QUARTER AND HALF YEAR ENDED ON 30-09-2024 (Rs. in Lakhs)

SL No.	Particulars	Quarter Ended			6 Months Ended		Year Ended
		30-09-2024 (Unaudited)	30-06-2024 (Unaudited)	30-09-2023 (Unaudited)	30-09-2024 (Unaudited)	30-09-2023 (Unaudited)	31-03-2024 (Audited)
1	Total Income from Operations	35.30	31.24	26.19	66.54	277.96	355.39
2	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	24.49	21.63	17.56	46.11	129.71	187.13
3	Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items)	24.49	21.63	17.56	46.11	129.71	187.13
4	Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items)	19.97	17.73	14.25	37.71	98.12	144.97
5	Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	19.97	17.73	14.25	37.71	98.12	144.97
6	Equity Share Capital	724.20	724.20	724.20	724.20	724.20	724.20
7	Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year	620.40	600.43	535.84	620.40	437.72	582.69
8	Earnings Per Share (of Rs.10/- each) (for Continuing and discontinued operations) - Basic:	0.28	0.24	0.20	0.52	1.35	2.00
	Diluted:	0.28	0.24	0.20	0.52	1.35	2.00

Note : 1) The results for the quarter ended September 30, 2024 were recommended by the audit committee and approved by the Board of Directors in its meeting held on 13-09-2024. The above results for the quarter and 6 months ended September, 2024 have been reviewed by the statutory auditors of the company in terms of Regulation 33 of the SEBI (Listing obligations and Disclosure Requirements) Regulations, 2015. However, the Company's Management has excercised necessary due deligence to ensure that the financial results provide a true and fair view of its affairs.
2) The format for un-audited quarterly results as prescribed in SEBI's Circular CIR/CFD/CMD/15/2015 dated: November 30, 2015 has been modified to comply with requirements of SEBI's circular dated July 5, 2016 IND AS and schedule III, (Divison II) to the Companies Act, 2013 applicable to companies that are required to comply with IND AS.
3) Previous period figures are re-arranged/ re-grouped wherever necessary
4) The detailed above said financial results is also available on the **website: https://craneinfrastructure.com**

Place : GUNTUR
Date : 13-11-2024

By order of the Board
Sd/- K.PRAVEEN
(Executive Director)

ప్రజానీకానికి నిరాశను మిగిల్చిన బడ్జెట్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొదటి బడ్జెట్‌లో ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల ఊసే లేదని అవగాహన సంస్థ నిర్వహించిన రాష్ట్ర బడ్జెట్ విశ్లేషణలో వక్తలు అభిప్రాయపడ్డారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,94,427.25 కోట్లతో రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ రాష్ట్ర ప్రజానీకానికి నిరాశను మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. విశ్లేషకులు, న్యాయవాది అవధానుల హరి మాట్లాడుతూ ఎన్నికల ముందు గుప్పించిన హామీలు ఎప్పటి నుంచి అమలులోకి వస్తాయో ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం ప్రకటించలేదని, ముఖ్యంగా సూపర్ సిక్స్‌లో గ్యాస్ సిలిండర్లకు నిధులు వెచ్చించటం మినహా మిగిలిన పథకాలపై ధ్యాస కనిపించలేదని విమర్శించారు. బడ్జెట్ ప్రభుత్వ ప్రాధాన్యతలపై దృష్టి సారించ లేదని, కొన్ని కీలక అంశాలకు కేటాయింపులు తగ్గించటం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంన్నారు. విద్యావేత్త ఎస్.రవి బాబు మాట్లాడుతూ బడ్జెట్ అంకెలకు విశ్వసనీయత లేకపోవటం ఈ బడ్జెట్‌లోనూ కనిపించిందని, బడ్జెట్‌లో వాస్తవికతకూ ఆశకు మధ్య లంకెకుదరని పరిస్థితి కనిపిస్తుందన్నారు. విశ్లేషకులు ఇ.చంద్రయ్య, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుతో చీఫ్ విప్, విప్‌ల మర్యాదపూర్వక భేటీ

విశాలాంధ్ర-వినుకొండ : అసెంబ్లీలో చీఫ్‌విప్‌గా నియామకమైన వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మిగిలిన విప్‌లు బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. మంగళవారం రాత్రి నియామక ప్రకటన, బుధవారం అందుకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల నేపథ్యంలో వారం తా అసెంబ్లీ ఆవరణలోని సీఎం కార్యాలయంలోనే చంద్రబాబును కలిసి సమావేశమయ్యారు. చీఫ్ విప్‌గా జీవీ సహా 15 మంది నియామకాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బుధవారం నోటిఫికేషన్ జారీ చేశారు. ఇదే సమయంలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, విప్‌లు ఆదినారాయణ రెడ్డి, అరవ శ్రీధర్, బెందాళం అశోక్, బొలిశెట్టి శ్రీనివాస్, బోండా ఉమా మహేశ్వర రావు, దాట్ల సుబ్బరాజు, యనమల దివ్య, వీఎం థామస్, తోయాక జగదీశ్వరి, కాల్వ శ్రీనివాసులు, రెడ్డప్పగారి మాధవి, గణబాబు, తంగిరాల సౌమ్య, యర్లగడ్డ వెంకటరావు ముఖ్య మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. కూటమి పక్షాలకు ప్రభుత్వ నికి మంచిపేరు తీసుకుని రావాలని సూచించారని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - వినుకొండ : ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ వారి ఆదేశాల మేరకు బుధవారం వినుకొండ శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో ఈనెల 14 నుండి 20 వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వినుకొండ శాఖ గ్రంథాలయ ఇన్‌ఛార్జ్ అధికారి భూక్య బద్రి నాయక్ తెలిపారు. అలాగే గ్రంథాలయ వారోత్సవాలకు సంబంధించిన గోడ పత్రికలను వినుకొండ మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్, వినుకొండ తాసిల్దార్ సురేష్, ఎంపీడీవో పుట్టా రెడ్డిచేతుల మీదుగా గోడ పత్రికలు ఆవిష్కరించడం జరిగింది. ఈ వారోత్సవాల్లో వారం రోజులు పాటు పిల్లలకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుంది. చిత్రలేఖనం, వ్యాసరచన స్టోరీ, అలాగే మహిళలకు ముగ్గుల పోటీలు, వివిధ కార్యక్రమాలను నిర్వహిం చడం జరుగుతుంది. కావున వినుకొండ పట్టణంలోని విద్యార్థిని, విద్యార్థులు అందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జామాయిల్‌ను తక్కువ ధరకు అమ్మకుండా చూడాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము

విశాలాంధ్ర - వినుకొండ : సుబాబులు, జామాయిలు రైతుల వద్ద ఒక టన్ను నెట్టు రూ.7500లకు కంపెనీలు కొనుగోలు చేస్తున్నాయి. ఫారెస్ట్‌లో పెంచిన జామాయిలును ఈ వేలం ద్వారా తక్కువ ధరకు అమ్మకుండా చూడాలని పల్నాడు జిల్లా ఫారెస్ట్ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము పల్నాడు జిల్లా ఫారెస్ట్ అధికారి డిఎఫ్‌ఓని బుధవారం కలిసి మన రాష్ట్రంలో సుబాబులు, జామాయిలు రైతులు అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని ఎన్నో పోరాటాలు చేసి ఇప్పుడిప్పుడే తన ఆశించిన రేటును ఒకటన్నుకు 7500 ఖర్చులన్నీ పోయి నెట్టు 7500 ఇచ్చి రైతుల వద్ద కంపెనీల కొనుగోలు చేస్తున్నదని దయచేసి ఈ వేలం ద్వారా కంపెనీల తక్కువ ధరకు పాడినట్లు అయితే రైతులకు కోలుకోలేని దెబ్బ పడుతుందన్నారు. కంపెనీలు ఈ కలపంత తక్కువ ధరకు కొనుగోలు చేస్తే సుబాబు జామాయిలు రైతులు వద్ద కొన్నేళ్లపాటు కొనేవాళ్ళు ఉండరని దాని ద్వారా రైతులకు తీవ్ర ఆర్థిక ఇబ్బంది కలుగుతుందని, తక్కువకు అమ్మితే ప్రభుత్వానికి కూడా ఆదాయం తగ్గుతుందని, పల్నాడు జిల్లా డీఎఫ్‌ఓకి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్య దర్శి ఉలవలపూడి రాము వివరించారు. ఈ విషయాలపై డిఎఫ్‌ఓ ప్రభుత్వానికి రాసి పంపిస్తానని చెప్పారు. ఈ బృందంలో నరసరావు పేట రైతు సంఘం కన్వీనర్ రొద్ద అంజిరెడ్డి, శ్రీను, కృష్ణ పాల్గొన్నారు.

డిసెంబర్ చివరి నాటికి పెండింగ్ ఇళ్ల నిర్మాణం పూర్తి

- కమిషనర్ పులి శ్రీనివాసులు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరపాలక సంస్థ హౌసింగ్ లే అవుట్స్‌లో డిసెంబర్ చివరి నాటికి పెండింగ్ ఇళ్లు నిర్మాణం పూర్తికి చర్యలు తీసుకుంటున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. గుంటూరు నగరపాలక సంస్థ లబ్దిదారులకు ఇళ్ల స్థలాలు కేటాయిం చిన ఏటుకూరు-5 లే అవుట్లలో హౌసింగ్ పీడీ, ఇంజినీరింగ్, హౌసి ంగ్ డిపార్ట్‌మెంట్ అధికారులు, ఎమినిటి కార్యదర్శులు, కాంట్రాక్టర్లతో ఇళ్ళ నిర్మాణ పనుల పురోగతిపై లే అవుట్‌లోనే బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత లే అవుట్‌లో కాంట్రాక్టర్ల వారీగా ఇళ్ళ నిర్మాణం ఏ మేరకు పూర్తి అయింది, గ్రౌండ్ లెవల్ ఎన్ని ఉన్నది, మౌలిక వసతులు, బిల్స్ చెల్లింపు, ఇసుక, సిమెంట్, ఇనుము లభ్యత తదితర అంశాలను కమిషనర్ అధికారులు, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ డిసెంబర్ నెల చివరి నాటికి లబ్దిదారులు గృహ ప్రవేశాలు చేసేలా హౌసింగ్ లే అవుట్స్ ల్లో ఇళ్ల నిర్మాణపనులు కాంట్రాక్టర్ల వారీగా ఇచ్చిన టైం లైన్ మేరకు చేపట్టాలని, నిర్మాణ పనుల కాంట్రాక్ట్ పొందిన కాంట్రాక్టర్లు అవసరమైన కార్మికులను సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రతి లే అవుట్ నుంచి కాంట్రాక్టర్ ప్రతి రోజు నిర్దేశిత లక్ష్యానికి అను గుణంగా పనులు చేయాలని, నోడల్ అధికారులు కూడా పర్యవేక్షణ చేయాలన్నారు. లే అవుట్ల వారిగా ఎప్పటి కప్పుడు పనుల పురోగతిపై నివేదిక ఇవ్వాలని, ఏ సమస్య ఎదురైనా అధికారులు సమన్వ యంతో పరిష్కరించి పనుల వేగవంతంకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ టి.వెంకట కృష్ణయ్య, హౌసింగ్ పీడీ ప్రసాద్, ఈఈ శంకరరావు, నగరపాలక సంస్థ ఈఈ కోటేశ్వర రావు, నగరపాలక సంస్థ డీఈఈలు కళ్యాణ రావు, శ్రీనివాస్, హౌసింగ్ డీఈఈలు ప్రసాద్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కమిటీలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కార్యాలయంలో గుంటూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు, మాజీమంత్రి అంబటి రాంబాబు అధ్యక్షతన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో బుధవారం సాయంత్రం ప్రత్యేక సమావేశం జరిగింది. కార్యక్రమంలో మాజీమంత్రి విడదల రజిని, గుంటూరు, పల్నాడు జిల్లా పార్లమెంట్ పరిశీలకులు మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు, డిప్యూటీ మేయర్, తాడికొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వనమా బాల వజ్రబాబు(డైమండ్ బాబు), ఏఎంసీ మాజీ చైర్మన్ నిమ్మల రాజ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే అవసరం

విశాలాంధ్ర-తాడేపల్లి : మహిళలు, బాలికల ఆత్మరక్షణకు కరాటే, తైక్వాండో, కిక్ బాక్సింగ్ వంటి మార్షల్ ఆర్ట్స్ విద్యలు అవసరమని కేఎల్ యూనివర్సిటీ 22 ఆంధ్రా బెటాలియన్ లెఫ్టనెంట్ వి.మౌనిక విద్యార్థినులకు సూచించారు. బుధవారం తాడేపల్లి మండలంలోని చిర్రావూరు జిల్లా ఉన్నత పాఠశాలలో యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విభాగాల ఆధ్వర్యంలో మహి ళల భద్రతలో భాగంగా విద్యార్థినులకు ఆత్మరక్షణలో మెళుకువలు నేర్పించినట్లు ఆమె పేర్కొన్నారు.

స్మార్ట్ విలేజ్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా పోటీలు: కేఎల్ యూనివర్సిటీ స్మార్ట్ విలేజ్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో వడ్డేశ్వరంలోని వర్సిటీ ప్రాంగణంలో బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు దుగ్గిరాల మండలంలోని రేవేంద్రపాడు, మంగళగిరి మండలంలోని నూతక్కి, తాడేపల్లి మండలంలోని చిర్రావూరులలో ఉన్న ప్రభుత్వ పాఠశాల లోని 6, 7, 8, 9 తరగతుల విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ పోటీలలో నూతక్కి పాఠశాలకు చెందిన శశాంక్, సుశాంక్, ధన్యశ్రీలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించారు. విజేతలకు బహుమతులను స్మార్ట్ విలేజ్ రెవల్యూషన్ సీఈఓ, సాక్ డైరెక్టర్ సాయి విజయ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ, ప్రో వైస్ చాన్సులర్ డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కె.రాజశేఖర రావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్, స్టూడెంట్ మెంటర్‌గా పీవీ సత్యనారాయణ, శివ, స్టూడెంట్ కోఆర్డినేటర్లుగా ఉదయ్, వంశీ, టింకు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

రెంటాల యువకుడి ఆత్మహత్య

విశాలాంధ్ర-రెంటచింతల: మండలంలోని రెంటాల గ్రామానికి చెందిన కొత్త అఖిల్ (28) సోమవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. బి టెక్ చదివిన అఖిల్ నాలుగేళ్ల క్రితం హైదరాబాదులో ఉద్యోగం చేశాడు. రెండేళ్లుగా ఖాళీగా ఉన్నాడు. ఉద్యోగానికి కంపెనీ నుండి కాల్ లెటర్ రాకపోవటంతో దళారులను ఆశ్రయించి లక్షలాది రూపాయలు ఆర్థికంగా నష్టపోయాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన అఖిల్ సోమవారం మధ్యాహ్నం మంచికల్లు సమీపంలో బుగ్గవాగు డ్యాంలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. జాలర్లు బుధవారం శవాన్ని నది నుండి వెలికితీసి పోలీసులకు అప్పగించారు. శవ పంచనామా నిమిత్తం గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలి ంచారు. తండ్రి ఆంజనేయులు ఫిర్యాదు మేరకు ఎస్సై నాగార్జున కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. అఖిల్ అవివాహితుడు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి జూలకంటి బ్రహ్మారెడ్డి అఖిల్ తల్లిదండ్రులతో చరవాణి మాట్లాడారు. సంతాపం తెలిపారు. ధైర్యంగా ఉండాలని కోరారు.

మిర్చి పంట యాజమాన్యంపై అవగాహన

విశాలాంధ్ర-దాచేపల్లి: జిల్లా వనరుల కేంద్రం డీడీఏ శివకుమారి బుధవారం దాచేపల్లి వచ్చారు. తంగెడ, ముత్యాలంపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమెతో పాటు ఏఓ పాపకుమారి మాట్లాడుతూ మిర్చి పంట యాజమాన్యంపై అవగాహన కల్పించారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు సిటీ, పికలవాగు కట్ట, వేణుగోపాలపురం, వార్డు నెం.25, డోర్.నెం. 84-225/2 కాపురస్తురాలు **హరి శ్రీనివాసరావు** గారి కుమార్తె **హౌనిక** గారి సూచనల మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు గుంటూరు సిటీ, 1వ లైను, కె.వి.పి. కాలనీ కాపురస్తురాలు రాఘవ దుర్గా, భర్త వీరకుమార్ గారి పేరుతో గుంటూరు తహశీల్దార్ గారు మంజూరు చేసిన ఒరిజినల్ నివేశన స్థల ధృవీకరణ పత్రమును జిరాక్స్ నిమిత్తము **ది.07-11-2024**న చుట్టుగుంట సెంటర్ వచ్చు క్రమంలో పోయి నది. సదరు ఒరిజినల్ నివేశన స్థల ధృవీకరణ పత్రం ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రసులో గాని, నా క్లయింటు **సెల్ : 9949960046** నందు గాని అంద జేసిన వారికి తగు బహుమతి ఇవ్వబడును.

గోలి రఘురామ్, అడ్వకేట్
ప్లాటు నెం. 401, శుభం రెసిడెన్సీ, కళ్యాణి రోడ్, కొరిటిపాడు, గుంటూరు
సెల్ : 90523 45465

బహిరంగ ప్రకటన

నా క్లయింటు గుంటూరు సిటీ, లక్ష్మీపురం కాపురస్తులు **గద్దె సత్య నారాయణ గారి కుమారుడు గద్దె వంశీ మోహన్** గారి సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు యొక్క ఒరిజినల్ రిజిష్టరు విక్రయ **దస్తావేజు నెం. 4925/2007** యస్.ఆర్.ఓ. మంగళగిరి గల దస్తావేజును తీసుకొని **ది.06-11-2024**న వెంగళాయ పాలెం నుండి హౌసింగ్ బోర్డు కాలనీకి వచ్చు మార్గము మధ్యలో పోయినది. కావున సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రసులో గాని, నా క్లయింటు సెల్ నెం. **9866331214** నందు అందజేసిన వారికి తగు బహుమతి ఇవ్వబడును.

కె.వి.రమణ, అడ్వకేట్, ఠాగూర్ చౌక్, 10/4 అరండల్ పేట, గుంటూరు,
సెల్: **99633 92594**

మహారాజశ్రీ గురజాల సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.పి. నెం. 10 / 2021

బిట్వీన్ :
మద్దు రాజా బాబు .....పిటీషనర్.
మరియు
ఐవిరిశెట్టి సూర్యనారాయణ వగైరాలు ....రెస్పాండెంట్లు

To,
1)మద్దు సత్యనారాయణ, తండ్రి.రాములు, టీ.వి.యస్. షోరూమ్ ప్రక్కలైను, పిడుగురాళ్ళ (ఆర్-3), 2)నీరుమళ్ల భాగ్యరావు,తండ్రి. పెద కోటేశ్వరరావు, గుత్తికొండ గ్రామం, పిడుగురాళ్ళ(మం) (ఆర్-6), 3) పొట్టె సత్యనారాయణ, తండ్రి. శేషయ్య, నల్ల చెరువు 11వ లైను, గుంటూరు టౌను(ఆర్-7), 4) నీరుమళ్ల వెంకటేశ్వర్లు పురఫ్ అబ్బాయి, తండ్రి. శేషయ్య, ఆంజనేయపేట, 3వ లైను, నగరాలు, గుంటూరుటౌను(ఆర్-8), 5)ఆత్మకూరి గురవయ్య, తండ్రి.వెంకయ్య,హర్ష అపార్ట్‌మెంట్స్, కెనడి స్కూలు ఎదురు, అరండల్‌పేట, గుంటూరు (ఆర్-9), 6) కొలిశెట్టి శ్రీరాములు, తండ్రి. సీతారామయ్య, మాచాయపాలెం గ్రామం, బెల్లంకొండ(మం), పల్నాడుజిల్లా(ఆర్-10),7)నీరుమళ్ల గురునాదం, తండ్రి.కోటేశ్వరరావు,యస్.జి. ఎన్‌క్లేవ్, సత్యనారాయణపురం, విజయవాడ(ఆర్-11).

పై నెంబరు పిటీషనరు పరిహారములను కోరుతూ మీపై పిటీషను దాఖలుచేసియున్నారు. సదరు సదరు కేసు వాయిదా ది.05-12-2024న కలదు. సదరు వాయిదాకు మీరుగాని, మీ వకీలు గారు గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్ట్ వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా ది. 05. 12. 2024.

డి. చెన్నయ్య, బి.ఏ., బి.యల్.
పిటీషనర్ తరుపు న్యాయవాది, పిడుగురాళ్ళ, సెల్: 9440214833

సీపీఐ చిలకలూరిపేట ఇన్‌చార్జ్ కార్యదర్శిపై క్రమశిక్షణ చర్యలు

విశాలాంధ్ర-నరసరావుపేట : చిలకలూరిపేట సీపీఐ ఇన్‌చార్జ్ కార్యదర్శి ఎన్.సుబ్బాయమ్మపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ.మారుతీ వరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. నరసరావుపేట సీపీఐ కార్యాలయంలో పల్నాడు జిల్లా సీపీఐ సబ్ కమిటీ, చిలకలూరిపేట నియోజకవర్గ ఏరియా కార్యవర్గం, ఏరియా కౌన్సిల్‌లోని వేలూరు సభ్యులతో సమావేశం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో చిలకలూరిపేట ఇన్‌చార్జ్ కార్యదర్శి ఎన్.సుబ్బాయమ్మ చేస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలపాలను సమీక్షించి పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి ఆమెను తొలగించినట్లు వెల్లడించారు. పార్టీ కార్యక్రమాలతో గాని, ప్రజాసంఘాల కార్యక్రమాలతో గాని ఆమెకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. వేలూరు గ్రామ సర్పంచ్ బొంత తిరుపతయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ హుస్సేన్, కాసా రాంబాబు, జిల్లా సబ్ కమిటీ సభ్యులు బుదాల శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము, సీపీఐ చిలకలూరిపేట కార్యవర్గ సభ్యులు తాళ్లూరి బాబురావు, కందిమల్ల వెంకటేశ్వర్లు, సురభి రాజు, చెరుకుపల్లి నిర్మల, దాసరి వరహాలు, షేక్ సుభాని, చౌటుపల్లి నాగేశ్వరరావు, కౌన్సిల్ సభ్యులు బొంత వినయ్, బొంత నాసర్, రాంకూరి ఆదం, చౌటుపల్లి కోటి, పి.అల్లాభక్షు తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ కార్యదర్శిగా బాబురావు, కో-కన్వీనర్‌గా బొంత ధనరాజ్

విశాలాంధ్ర-నరసరావుపేట : సీపీఐ రాష్ట్ర నాయకత్వం సూచన మేరకు చిలకలూరిపేట నియోజకవర్గ తాత్కాలిక ఇన్‌చార్జ్ కార్యదర్శిగా తాళ్లూరి బాబురావు, కో-కన్వీ నర్‌గా బొంత ధనరాజ్‌లను పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నట్లు సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ.మారుతీవరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. నరసరావుపేట సీపీఐ కార్యాలయంలో జరిగిన పార్టీ జిల్లా సబ్ కమిటీ, చిలకలూరిపేట ఏరియా కార్యవర్గం, ఏరియా కౌన్సిల్‌లోని వేలూరు సభ్యుల సమావేశం అనంతరం ఆయన వివరాలు వెల్లడించారు. ఈ సమావేశంలో సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ హుస్సేన్, కాసా రాంబాబు, జిల్లా సబ్ కమిటీ సభ్యులు బుదాల శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము, సీపీఐ చిలకలూరి పేట ఏరియా కార్యవర్గ సభ్యులు తాళ్లూరి బాబురావు, కందిమల్ల వెంకటేశ్వర్లు, సురభి రాజు, చెరుకుపల్లి నిర్మల, దాసరి వరహాలు, షేక్ సుభాని, చౌటుపల్లి నాగేశ్వరరావు, కౌన్సిల్ సభ్యులు బొంత వినయ్, బొంత నాసర్, రాంకూరి ఆదం, పి.అల్లాభక్షు తదితరులు పాల్గొన్నారు.

18న ఏఎన్‌యులో హకీం జాని అతిథి ప్రసంగం

విశాలాంధ్ర-తెనాలి : పట్టణానికి చెందిన ప్రముఖ పర్యాటకశాఖ ఉత్తమ జర్నలిస్ట్ పురస్కార గ్రహీత షేక్ అబ్దుల్ హకీం జాని ఈ నెల 18న ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో ఎంబిఏ (ట్రావెల్ అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్) కోర్సులో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు అతిథి ప్రసంగం చేయనున్నారు. ఈ విషయమై ఏఎన్‌యు టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ ఫ్యాకల్టీ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ శాఖాధిపతి ప్రొఫెసర్ పి. పూర్ణచంద్రరావు నుండి అధికారిక లేఖను అందుకున్నట్లు హకీం జాని తెలిపారు. హకీం జాని గత 33 ఏళ్ళుగా అవిభక్త ఆంధ్రప్రదేశ్ పర్యాటక ప్రదేశాలపై వందలాది వ్యాసాలు రాయడంతో పాటు భారతదేశంలోని పర్యాటక ప్రదేశాలపై 'సంపూర్ణ భారతదేశ యాత్రాదర్శిని' అనే గ్రంథాన్ని రచించారు. హకీంజాని రెండు పర్యాయాలు పర్యాటకశాఖ వారి ఉత్తమ జర్నలిస్ట్ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ పుస్తకాన్ని అప్పటి శాసన సభాపతి నాదెండ్ల మనోహర్ ఆవిష్కరించారు. 2008 నుండి 2009 వరకు ఒక దినపత్రిక ఆదివారం అనుబంధంలో కాలమిస్ట్‌గా ఉండి టూరింగ్ శీర్షికతో అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లోని పర్యాటక ప్రదేశాల గురించి అనేక వారాలు వ్యాసాలు రాయగా అవి రంగులలో ముద్రితమైనాయి.

అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా రంగారావు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-మంగళగిరి : ఆంధ్రప్రదేశ్ అటవీ అభి వృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు మంగళగిరి పట్టణంలోని రాష్ట్ర అటవీ శాఖ కార్యాలయంలో పదవీ బాధ్యతలు బుధవారం స్వీకరించారు. అటవీ కార్పొరేషన్ చైర్మన్‌గా తనకు అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ విద్యాశాఖ మంత్రి, స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యావర ణానికి అత్యంత ప్రాముఖ్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజా రాజధానిగా పేరుపొందిన అమరావతిలో కూడా పచ్చ దనాన్ని పెంపొందించడానికి అవగాహన కల్పించడం జరుగు తుందన్నారు. గిరిజనులు అధికంగా ఉండే ప్రాంతాలలో వారిని కూడా భాగస్వా మ్యం చేసుకుని అధిక ఆదాయం వచ్చే పంటలను పండించేలా చూడటం, పర్యాటక రంగంలో అధిక రెవిన్యూ వచ్చేలా కార్పొరేషన్ పనిచేస్తుందని తెలిపారు.

2 సెంట్ల స్థలం... నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వండి

- సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరంలోని పేదలకు రెండు సెంట్లు స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. పట్టణాలలోని పేదలకు రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు స్థలంను, నిర్మాణానికి రూ.5 లక్షలు అర్హులైన పేదలకు ఇవ్వాలని కోరుతూ స్థానిక 17వ డివిజన్ అమీనా నగర్, కమ్మ శేషయ్య గ్రౌండ్‌లో సీపీఐ ఆధ్వర్యంలో ప్రజలకు బుధవారం సాయంత్రం కరపత్రాలు, ధరఖాస్తులు పంపిణీ చేశారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి 32 లక్షల మందికి పట్టణాలలో సెంటు, ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు ఇస్తామని చెప్పినా అందరికీ న్యాయం చేయని కారణంగా ఎన్నికల వాగ్దానంలో భాగంగా చంద్రబాబు నాయుడు పట్టణంలో రెండు సెంట్లు, పల్లెలలో మూడు సెంట్లు, ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. పట్టణాల్లో రెండు సెంట్లుతో పాటు ఇసుక, ఇటుక, కంకర ధరలు పెరిగిన కారణంగా ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని సీపీఐ కోరుతుందని చెప్పారు. తక్షణమే సీఎం హామీని నిలబెట్టుకోవాలని కోరారు. గుంటూరు నగరంలోని అన్ని ప్రాంతాలలో ధరఖాస్తులను పూర్తి చేసి ఈ నెల 18వ తేదిన సచివాలయాల్లో అందజేయడం జరుగుతుందని, దానిలో భాగంగా 17వ డివిజన్‌లో ధరఖాస్తులు పూర్తి చేసే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ నగర కమిటీ సభ్యులు చినబోతుల విజయ్ కుమార్, సమితి సభ్యులు, సీనియర్ నాయకులు నూతల పాటి వెంకటేశ్వరరావు, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు చినబోతుల శ్రీనివాసరావు, దేవరకొండ భాగ్యలక్ష్మి, తోకల రోజా, దేవరాజు, కోటి, ఫాతిమా, మస్తాన్ బి పాల్గొన్నారు.

టిడ్కో గృహ లబ్ధిదారులకు న్యాయం చేయాలి

ఆల్ ఇండియా కిసాన్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు తోట ఆంజనేయులు డిమాండ్

విశాలాంధ్ర - వినుకొండ : పట్టణంలో సీపీఐ ఎం.ఎల్ లిబరేషన్ పార్టీ ఆఫీసులో టిడ్కో ఇళ్ళ లబ్ధిదారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గత 8 సంవత్సరాల క్రితం చంద్రబాబు ప్రభు త్వంలో టిడ్కో ఇళ్ళు పేద, మధ్యతరగతి ప్రజలకు కట్టిస్తామని చెప్పి సింగిల్ బెడ్ రూమ్ రూ.500లు చొప్పున, డబుల్ బెడ్ రూమ్ రూ.50 వేల చొప్పున లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు చేశారు. 2019 ఎన్నికల అనంతరం ప్రభుత్వం మారడంతో చంద్రబాబు ప్రభుత్వంలో లబ్ధిదారులకి నిర్మాణం పూర్తి చేసి ఇవ్వలేకపోయారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది చంద్రబాబు ప్రభుత్వం లో పెట్టిన స్కీం కాబట్టి మాకు సంబంధం లేదని చెప్పి వినుకొండ పట్టణానికి 7 కిలోమీటర్లు దూరంలో ఉన్నటువంటి జాలపాలెం దగ్గర జగనన్న కాలనీ పేరుతో కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. కానీ అది పూర్తి చేయలేదు. మరలా ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం వచ్చింది కాబట్టి ఇప్పటికైనా లబ్ధిదారులకి తక్షణమే ఇళ్ళ నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకి అప్ప జెప్పాలని, మీ రాజకీయ ప్రయోజనాల కోసం లబ్ధిదారుల్ని ఇబ్బంది పెట్టకూడదని ఈ సమావేశంలో పాల్గొన్న ఆల్ ఇండియా కిసాన్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు తోట ఆంజనేయులు అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ ఎం.ఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు ఎస్కే ఫిరోజ్, మునగపాటి ప్రసాద్, భాస్కర్, కామా వెంకటేశ్వర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-కాకుమాను : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో 2024-25 సంవత్సరానికి గాను గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై అధికారులకు, ప్రజాప్రతినిధులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు బుధవారంతో ముగిసినట్లు ఎంపీడీఓ యుగకీర్తి తెలిపారు.

సేవా దృక్పథంతో పనిచేస్తున్న ఇన్నర్‌వీల్ క్లబ్

విశాలాంధ్ర-చిలకలూరిపేట : స్నేహం, సేవా అనే దృక్పథంతో ఇన్నర్‌వీల్ క్లబ్ పనిచేస్తుందని ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలక లూరిపేట అధ్యక్షురాలు గట్టు సరోజిని అన్నారు. ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఏర్పాటై 38 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా వేడుకలను క్లబ్ సభ్యురాలు కరణం విజయ నివాసంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్స్ చిలుకూరి సుబ్బాయమ్మ, గట్టు సరోజిని, పూర కమలాదేవి, పల్లపోతుల విజయ లక్ష్మి, రాచమల్లు సీతా మహాలక్ష్మి, రావికింది పుష్పవతి తదితరులను ఘనంగా సన్మానించారు. వార్షికోత్సవం సందర్భంగా క్లబ్ సభ్యురాలు కరణం విజయ అందించిన ఆర్థిక సహాయంతో పేద మహి ళకు కుట్టు మిషన్ అందజేశారు. గట్టు సరోజిని మాట్లాడుతూ మహిళల ఆర్థిక సాధికారిత, స్త్రీ విద్య, పేదల సంక్షేమం కోసం ఇన్నర్‌వీల్ పనిచేస్తుందని, గత 38 సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువయ్యామని వెల్లడించారు. కార్యక్రమంలో పలువురు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదు : పావులూరి రమేష్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదని, దాతలు సహృదయంతో ముందుకు వచ్చి ప్రతిభ గల పేద విద్యార్థిని విద్యార్థులకు అండగా నిలబడ గలిగితే వారు జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోగలరని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పావులూరి రమేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో.. గొల్లపూడి గిరిభూషణరావు, పింగళి భాగ్యలక్ష్మి దంపతుల సౌజన్యంతో గుంటూరు ప్రభుత్వ మహిళా కళాశాలలో ఇటీవల 92శాతం మార్కు లతో డిగ్రీ ఉత్తీర్ణురాలైన ప్రతిభగల విద్యార్థినికి పోటీ పరీక్షల శిక్షణ నిమిత్తం రూ.10వేలు ఆర్థిక సాయం మానవత సభ్యుల చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో మానవత సభ్యులు ఎన్.సాంబశివరావు, టి.ధనుంజయ రెడ్డి, కె.సత్యనారాయణ, వి.సుబ్రహ్మణ్యం, సుధాకర్, విజయలక్ష్మి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

మైనారిటీల ఆత్మబంధువు సీఎం చంద్రబాబు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : మైనారిటీల సంక్షేమం కోసం రూ.4376 కోట్లు కేటాయించడంపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి మహమ్మద్ ఖలీలుద్దీన్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలందరికీ ప్రయోజనం పొందే బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం అభినందనీయమని అన్నారు. గత ప్రభుత్వం మైనారిటీలకు అన్యాయం చేసిందని, ముస్లిం మైనారిటీల సంక్షేమ పథకాలు ఒక్కొక్కటి ఎత్తివేసిందని ఆయన మండిపడ్డారు. కేవలం ఊకదంపుడు హామీలకు గత ప్రభుత్వం అలవాటు పడిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మైనారిటీల సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం తెలుగుదేశం ప్రభుత్వానికి ముస్లిం మైనారిటీలపై ఉన్న చిత్తశుద్ధిని చాటుతుందనిన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముస్లిం మైనారిటీల పక్షపాతిగా బడ్జెట్ కేటాయింపుల ద్వారా స్పష్టమైందన్నారు.

నారా లోకేష్‌ను కలిసిన చిల్లపల్లి

విశాలాంధ్ర-తాడేపల్లి : ఏపీ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నామినేటెడ్ పోస్టును కేటాయించిన సందర్భంగా మంత్రివర్యులు మంగళగిరి శాసన సభ్యులు నారా లోకేష్‌ను వారి నివాసంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్, మంగళగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా పుల్లారావు

విశాలాంధ్ర - కారంపూడి : మండల ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా కె పుల్లారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం నకరికల్లు మండలం తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న పుల్లారావును కారంపూడి ఇన్‌ఛార్జ్ తహసీల్దార్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. అనంతరం ఆయనకు సిబ్బంది అభినందనలు తెలిపారు.

శివాలయంలో పత్యేక పూజలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గా నియమితులైన వీరంకి వెంకట గురుమూర్తి మండలం లోని భూషణగుళ్ళ శివాలయములో ప్రత్యేక పూజలు బుధవారం నిర్వహిం చారు. అనంతరం శివాలయం పక్కనే ఉన్న వనములో వన అన్న సమారాధనలో పాల్గొని భక్తులతో పాటు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం మాజీ అధ్యక్షుడు కొల్లి రమణ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ మండవ రామకోటేశ్వరరావు, సభ్యులు కోడే నాగేశ్వరరావు, కొల్లి దుర్గాప్రసాద్, సూరపనేని శ్రీలక్ష్మి, నాయకులు గోగం రామారావు, సంపంగి శ్రీకాంత్, గోవాడ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పమిడిముక్కల: ఈనెల 14 నుంచి 20 తేది వరకు 75వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పమిడిముక్కల గ్రంధాలయం లో జరుగుతాయని ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని గ్రంధాలయ పాలకులు షరీఫ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14వ తేదీన బాలల దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామపెద్దలు తో మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ గురించి వివరించుట 15న పుస్తక ప్రదర్శన 16న గ్రంధాలయ రంగంలో విశేష కృషి చేసిన ప్రముఖులు గురించి వివరించుట 17న కవి సమ్మేళనం 18న చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు 19న మహిళా దినోత్సవం సందర్భంగా రంగవల్లులు పోటీలు 20న విజేతలకు బహుమతి ప్రదానం జరుగుతుందని షరీఫ్ తెలిపారు.కాగ గురజాడ కపిలేశ్వరపురం అగినపర్రు మేదూరు పెనుమత్స గ్రంధాలయాలలో వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పాలకులు తెలిపారు.

కళాశాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలి

- కృష్ణా వర్శిటీ వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, బెస్ట్ ఫీజిక్యూ టోర్నీ

- ప్రిన్సిపాల్ డా.కొడాలి భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో కృష్ణా విశ్వవిద్యాలయం అంతర కళాశాలల వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, బెస్ట్ ఫీజిక్యూ పోటీలు మంగళవారం జరిగాయి. ముందుగా పోటీలను కళాశాల ప్రిన్సిపాల్ డా.కొడాలి భాగ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాలలో వర్శిటీ టోర్నమెంట్ నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. క్రీడాకారులు వారి యొక్క వ్యక్తిగత విభాగాల్లో అద్భుత ప్రతిభ చూపి పతకాలు సాధించి ప్రాతినిధ్యం వహిస్తున్న కళాశాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. కళాశాల వ్యాయామ విద్యా విభాగం ఆధ్వర్యంలో కబడ్డీ పురుషుల టోర్నీ అద్భుతమైన రీతిలో నిర్వహించడం జరిగిందని, ఇప్పుడు మూడు క్రీడలను ఒకే సారి నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ కళాశాలల నుండి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు. మంగళవారం రాత్రి 10గంటల వరకు పలు విభాగాల్లో పోటీలు ఉత్సాహంగా జరిగాయి. రాత్రి విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.భాగ్యలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ డా.శైలజ, లైబ్రేరియన్ డా.సాగర్ పాల్గొని పతకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక కార్యదర్శి డా.డి.యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

సంవత్సరాంతపు ఆఫర్లతో టొయోటా కిర్లోస్కర్ లిమిటెడ్ ఎడిషన్లు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) దాని ప్రసిద్ధ మోడళ్లైన గ్లాన్జా, అర్బన్ క్రూయిజర్ టైసర్, అర్బన్ క్రూయిజర్ హైరైడర్‌లలో ప్రత్యేకమైన లిమిటెడ్ ఎడిషన్‌ను విడుదల చేసింది. ఇటీవల విడుదల చేసిన ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్‌లకు అద్భుతమైన స్పందన వచ్చిన తరువాత, స్పెషల్ లిమిటెడ్ ఎడిషన్ టొయోటా జెన్యూన్ యాక్సెసరీ (టిజిఎ) ప్యాకేజీలను అందించడం ద్వారా వినియోగదారుల కేంద్రీకృత పట్ల టొయోటా యొక్క నిబద్ధతను మరింత ముందుకు తీసుకువెళ్లింది. స్పెషల్ లిమిటెడ్ ఎడిషన్ కాకుండా, టొయోటా గ్లాంజా, అర్బన్ క్రూయిజర్ టైసర్, రూమియన్ (సీఎన్జీ మోడల్‌లు మినహా)లో రూ. 1 లక్ష పైన ప్రత్యేకమైన ఇయర్ ఎండ్ ఆఫర్‌లను అందిస్తోంది. అద్భుతమైన వినియోగదారు ప్రయోజనాలు డిసెంబర్ 31 వరకు కొనసాగుతాయి.

డ్రగ్స్ రహిత సమాజ కోసం కృషి చేయాలి

ఎమ్మెల్యే సుజనా చౌదరి

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : డ్రగ్స్, మాదకద్రవ్యాల వినియోగం వలన ఏర్పడే దుష్ఫలితాల పట్ల విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకువచ్చేందుకు అందరం సమిష్టిగా కృషి చేయాలని విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) అన్నారు. ఎంజె నాయుడు సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ 38 వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా బెంజ్ సర్కిల్ జ్యోతి కన్వెన్షన్ సెంటర్ లో మాదకద్రవ్యాల వాడకం వలన కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు సుజన చౌదరి,కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం సుజనా చౌదరి మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో భాగం అవ్వాల్సిన యువత డ్రగ్స్, ఆల్కహాల్, మాదకద్రవ్యాల మత్తులో చిక్కుకొని తమ శక్తి సామర్థ్యాలను నిర్వీర్యం చేసుకుంటుందన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో డ్రగ్స్, మాఫియాను పెంచి పోషించి యువత భవిష్యత్తును అంధకారం చేశారన్నారు. డ్రగ్స్ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలవుతుందని డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరం సమిష్టిగా కృషి చేయాలన్నారు. 38 సంవత్సరములుగా వైద్య రంగంలో విశేష సేవలందిస్తున్న డాక్టర్ ఎమ్ జె నాయుడు ని అభినందించారు. వైద్యులందరూ ధనార్జనే ధ్యేయంగా కాకుండా మానవతా దృక్పథంతో సమాజ సేవలో భాగస్వామ్యులు కావాలని వ్యాధుల నియంత్రణకు చర్యలను తీసుకోవాలన్నారు. గంజాయి, మాదకద్రవ్యాల రవాణాపై ఉక్కు పాదం మోపి డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ డ్రగ్స్, మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రజలకు, పౌర సమాజానికి అవగాహన,చైతన్యం కలిగించేలా మంచి కార్యక్రమాన్ని రూపొందించడం అభినందనీయమన్నారు. యువతలో రోజురోజుకీ మాదకద్రవ్యాల వినియోగం పెరగటం దురదృష్టకరమన్నారు. డ్రగ్స్ వల్ల ఏర్పడే దుష్ఫలితాలు పట్ల కార్యక్రమాలను రూపొందించి విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం హాస్పటల్ మే నేజింగ్ డైరెక్టర్ మాధవి, డాక్టర్ వంశీ మాట్లాడుతూ తమ ఆస్పటల్ వార్షికోత్సవ సందర్భంగా ప్రతి ఏడాది ఒక్కొక్క కార్యక్రమం నిర్వహించి ప్రజల్లో విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది మాదకద్రవ్యాలు దుష్పరిణామాలు అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశామని ఈ సదస్సుకు విద్యార్థుల నుంచి విశేష ఆదరణ లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ జె నాయుడు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ ఎమ్ జె నాయుడు, సైకియాట్రిస్ట్ రాధిక రెడ్డి, సిద్ధార్థ మహిళ కళాశాల డైరెక్టర్ విజయలక్ష్మి, కార్పొరేటర్ దేవినేని అపర్ణ వివిధ కళాశాలల విద్యార్థులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఎస్బీఐ లైఫ్ స్పెల్ బీ 14వ ఎడిషన్ రీజనల్ ఫైనల్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలోని అత్యంత విశ్వసనీయ జీవిత బీమా సంస్థల్లో ఒకటైన ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్.. మిర్చి సహకారంతో ఎస్బీఐ లైఫ్ స్పెల్ బీ 2024 'బీ స్పెల్ బౌండ్' యొక్క 14వ ఎడిషన్ కోసం రీజినల్ ఫైనల్ ను ప్రారంభించింది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన యువ స్పెల్లర్లను ఒక చోట చేర్చి ఈ పోటీ ఇప్పుడు దాని తదుపరి దశకు చేరుకుంది. విజయవాడ రీజినల్ ఫైనల్లో 19 పాఠశాలల నుండి 6,805 మంది విద్యార్థులకు గాను 43 మంది ఫైనల్లో పాల్గొన్నారు. ఎన్ఆర్ఐ ఇండియన్ స్ప్రింగ్స్ 8వ తరగతి విద్యార్థి కర్రి దినేశ్ తన అత్యుత్తమ స్పెల్లింగ్ సామర్థ్యం, మేధో నైపుణ్యంతో ఎస్బీఐ లైఫ్ స్పెల్ బీ 2024 యొక్క విజయవాడ రీజినల్ ఫైనల్లో గెలుపొందాడు. ఇతర నగరాల నుండి ఎంపిక చేయబడిన విజేతలతో ఇతడు డిసెంబర్ 24న పోటీపడనున్నాడు. పలువురు ప్రముఖులు సమక్షంలో ఎస్బీఐ లైఫ్ ఏపీ రీజనల్ డైరెక్టర్ విద్యాధర్ సావంత్ ఫైనలిస్టులను సత్కరించారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్‌గా రాకేష్‌కు పదవిపై హర్షం

-కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చిన ఆర్యవైశ్య నాయకులు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గా డూండీ రాకేష్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆర్యవైశ్య సంఘం నాయకులు బుధవారం సాయంత్రం వన్ టౌన్ లోని సామారంగం చౌక్ వద్ద కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు వి వి కే నరసింహారావు, నూకల నాగేశ్వరరావు మాట్లాడుతూ డూండీ రాకేష్ చేసిన సేవలను గుర్తించి ఆయనను ఆర్యవైశ్య సంఘం చైర్మన్గా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి చేయాలని రాకేష్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు తమ్మన శ్రీనివాసరావు, కేఎల్వి సతీష్, కొమ్మూరి బసవరాజు, నంబూరి ప్రదీప్, కోట ప్రసాద్ ,కే .హరి, నున్న కృష్ణ, వి. అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ 'ఆర్చరీ'లో ఆంధ్రప్రదేశ్ కు బంగారు పతకాలు

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్ : బాలికల విభాగం లో ఆంధ్రప్రదేశ్ ఓవరాల్ ఛాంపియన్ షిప్ విజేతలను పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ్ రామ్ రాజు అభినందించారు. జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ 'ఆర్చరీ'లో ఆంధ్రప్రదేశ్ అండర్ %-% 17 బాలురు మరియు బాలికల విభాగంలో బంగారు పతకాలు సాధించినట్లు రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ జి.భానుమూర్తి రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరుగుతున్న 68వ జాతీయ స్కూల్ గేమ్స్ ఈ నెల 11 నుండి 12 వరకు గుజరాత్ రాష్ట్రం "నడియాడ్"లో జరిగాయని తెలిపారు. క్రీడాకారులను టీం కోచ్, మేనేజర్లను పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ్ రామ రాజు, సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఆర్చరీ' కాంపౌండ్ రౌండ్ బాలికల టీం విభాగం లో బంగారు పతక విజేతలు:

1) మాదల సూర్య హంసిని, 11 వ తరగతి భారతీయ విద్యా భవన్ పబ్లిక్ స్కూల్ విద్యాశ్రం, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా. 2) కర్రీ సుష్మిత, వెస్ట్ బెర్రీ హై స్కూల్, 12 వ తరగతి పెదఅమిరమం, కాళ్ళ మండలం,పశ్చిమ గోదావరి జిల్లా. 3) రిషి కీర్తన కామినేని, 10 వ తరగతి నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరెన్సీ నగర్ విజయవాడ. 4) స్ఫూర్తి వేగేసిన, 10 వ తరగతి వెస్ట్ బెర్రీ హై స్కూల్, 12 వ తరగతి పెదఅమిరమం, కాళ్ళ మండలం ,పశ్చిమ గోదావరి జిల్లా. 'ఆర్చరీ' కాంపౌండ్ రౌండ్ బాలికల 1 వ మరియు 2 వ 50 మీటర్లు విభాగం మరియు వ్యక్తిగత ఓవరాల్ విభాగం లో బంగారు పతక విజేత: మాదల సూర్య హంసిని, 11 వ తరగతి భారతీయ విద్యా భవన్ పబ్లిక్ స్కూల్ విద్యాశ్రం, భీమవరం పశ్చిమగోదావరి జిల్లా. 'ఆర్చరీ' రికర్వ్ రౌండ్ బాలుర -2వ 60 మీటర్లు విభాగం మరియు ఓవరాల్ వ్యక్తిగత విభాగం లో బంగారు పతక విజేత: కోదండపాణి ధర్మేష్ జత్య , 11 వ తరగతి డాక్టర్ సి ఆర్ ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ జూనియర్ కాలేజ్ సైదాపురం, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా